Reg. No. 1118. 315824 వారపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 28-8-43 No. 126

అరువారాల్లో బర్మాపై దండయాత్ర? యుద్ధానంతరం బర్మా స్వపరిపాలన : బ్రిటిషుమంత్రి సూచన

న్యూయార్కు, ఆగస్టు 27:—

వర్షాకాలం ముగిసేసరికి అనగా రమారమి ఆరువారాల్లో బర్మాపై దండయాత్ర సాగించటం అసాధ్యం కాదనీ, యుద్ధానంతరం బర్మా స్వపరిపాలనకు ఎదురుచూడవచ్చునని, జర్మనీకంటె జపానును వోడించటమే ఎక్కువ కష్టమనీ బ్రిటిషు ప్రచారశాఖామాత్యుడైన బ్రెండన్ బ్రాకెను పత్రికాప్రతినిధులతో సూచించారు. వీరు క్విబెకు చర్చల్లో పాల్గొన్నారు.

క్విబెకుచర్చలలో పాల్గొన్న బ్రిటిషు మంత్రియగు బ్రెండన్ బ్రాకెనుగారిని "బర్మాలో వర్షాకాలము ముగియునప్పుడు అనగా ఆరువారాల కాలములో బర్మాపై దండయాత్ర సాధ్యమా? అపని సాగింపవలసి యున్న మాంటుబాటన్‌గారు ఉద్యోగభార స్వీకరణమునకు ముందు దారిలో కను చైనాలో దిగనున్నారు కదా. ఇందువల్ల ఆలస్యము కాదా" అని అడుగగా, "విమానముమీద ప్రయాణము ఎంతసేపు" అని బ్రాకెనుగారు బదులు చెప్పిరి.

జర్మనీకన్న జపానును ఓడించుట కష్టం

బ్రాకెనుగారు తమ చుట్టు మూగియున్న పత్రికా విలేఖరులతో ఇంకా ఇట్లు చెప్పిరి. "జర్మనులకన్న జపానువారిని ఓడించుటే ఎక్కువకష్టం. కాని వారిని ఓడించి తీరెదము. నిరాయుధులగు మన పౌరజనమునే కాక స్త్రీలను పిల్లలను గూడ వారు క్రౌర్యమునకు లోనుజేసిరి. ఆ పాపఫలమనుభవించుకాలము రాగలదు. తమ రాక్షస కృత్యములకు వారు యుద్ధరంగములో బ్రిటను అమెరికా ఆస్ట్రేలియా న్యూజీలాండులు సైనికులకు జవాబు చెప్పవలసి యుండును.

బర్మాకు స్వపరిపాలన?

బ్రిటిషు సామ్రాజ్యములో చేరికకు బర్మా అభిలషించుచున్నది. యుద్ధానంతరం స్వపరిపాలన బడయుటకై బర్మా ఎదురు చూడవచ్చును. బ్రిటిషు సామ్రాజ్యాంతర్గతమగు ఇతర దేశములు కూడ స్వపరిపాలన అనుగమ్యస్థానమువంకకు ముందుకు సాగుచున్నవి."

బర్మాద్వారా చైనాకు సహాయము

మాంటుబాటన్ నియామక ప్రాముఖ్యమును వాషింగ్టన్‌పోస్టు అను అమెరికను పత్రిక యిట్లువిశదీకరించెను: "బర్మాద్వారా తప్పితే చైనాకు సేనలు సప్లయిలు పంపి సహాయపడుటకు వీలులేదు. బర్మాద్వారా చైనాకుపోవు రోడ్డును మున్ముందు భద్రముచేసికొనవలెను. సముద్రమార్గముగాను భూమార్గముగాను చైనాతో కలయికకు మార్గ ముండుట అత్యంత శ్రేయోదాయకము. బర్మాలో ప్రవేశించి బర్మా - చైనా రోడును స్వాధీనపరచుకొను సామర్థ్యముగల సేనాని మాంటుబాటన్‌గారే. పెట్రోలు కాల్బలములు, విమానదళములు, నౌకాదళములు చాలా కలసికట్టుగా అత్యంత భీషణమగు ప్రయత్నము చేయవలసియుండును. ఇంతవరకు యుద్ధంలో దొక్కుడు జరుగనటువంటి ఘోరయుద్ధము బర్మాలో సాగించుటకు సిద్ధముగా నుండవలెను. ఇందుకు బలయుక్తిగా, అనుభవము మాంటుబాటన్‌గారికి విశేషముగా కలవు."

ఇంకళగు చర్చిలు రూజ్వెల్టు సంభాషణలు

చర్చిలు రూజ్వెల్టుగార్ల సంభాషణలింకను ముగిసినట్లులేవు. అమెరికా సంయుక్త రాష్ట్రముల ముఖ్యపట్టణమగు వాషింగటనులో చర్చిలుగారు రూజ్వెల్టుగారిని కలుకొనగలరు, చర్చిలుగారి రేడియో ఉపన్యాసపై మంగళవారం నాడు.

బ్రిటిషు అమెరికను రెడ్‌క్రాస్ దళముల సమావేశము వాషింగటనులో పై నెలలో జరుగును. ఫిలిప్ చెట్వుడ్‌గా రధ్యక్షుడు వహింతురు. జపానువారిచేతిలో ఖైదీలుగా నున్నవారికి మందులు ఆహారపదార్థములు పంపుటకు అనుమతించవలసినదని జపాన ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చుటకు నిర్ణయములు జరుగును. హాంకాంగు ఆక్రమణానంతర్వాత జపానువారు క్రూరకృత్యములు సలుపలేదని చెట్వుడ్‌గా రెత్తిగించిరి.

మాంటుబాటన్‌గారు చైనాకు వచ్చి, బర్మాపై బ్రిటిషువంజయాత్రకు చైనావారు ఏ విధముగా సాయపడవలెననుటనుగూర్చి చర్చలు చేయుగలరు. బర్మా దండయాత్రలో పాల్గొను చైనాసేనలు మాంటుబాటన్‌గారి ఆధిపత్యమునసే ఉండునగబట్టి సైనికాధికారి పత్రికావిలేఖరుల సమావేశంలో తన అభిప్రాయము వెలిబుచ్చెను. జపానుపై దెబ్బతీయుటకు కాలమువచ్చినది కనుకనే మాంటుబాటన్‌గారి నియామకము అవసరమయ్యెనని చెప్పెను.

దక్షిణాఫ్రికాలో భారతీయులు, తెల్లవారు

వెనుక చర్చిలుచెప్పినమాటలు

డర్బన్, ఆగస్టు 27:—

నేటాల్ ఇండియన్ కాంగ్రెసుకు చెందిన ఎ. ఐ. కాజీగారు "నేటాల్ మెర్క్యురీకి ఇట్లావ్రాస్తున్నాడు. "కన్యాలో తెల్లవాడు తిండిసంపాయించడానికోలేనిచోట భారతీయుడు సాహసించి చౌరబడి వాణిజ్యాన్ని పెంపొందించి, రహదార్లన్నీ వ్యాప్తిచేశాడు. తీరప్రదేశాన, లోపల గూడా ప్రయోజనకరమైన పరిశ్రమలకు దారిచూపి పైకితెచ్చాడు. లోకం మంచిని ఎంచి అల్పస్థావరం ఏర్పరచుకొన్న భారతీయుణ్ణి, పేకలించి స్థానభ్రష్టుణ్ణి చెయ్యటం కుర్యాదగల ప్రభుత్వానికి పాడియా? అని ఒక మహారథుడు అడిగాడు. అత నెవరో కాదు, కొన్ని ఏండ్లక్రితం విన్‌స్టన్ చర్చిల్ చెప్పిన మాటలిట. నేటాల్ మెర్క్యురీ ఆ మాటలు మననంచెయ్యటం మంచిది."

యుద్ధం 1944 లోగా ముగియుట సందేహం

స్మట్సు సేనాని అభిప్రాయం

లండను, ఆగస్టు 26:—

దక్షిణాఫ్రికా యూనియను ప్రధాని జనరలు స్మట్సుగారి వాళ్ళ రాయిటరు కొసగిన ప్రత్యేక సందర్శనములో యిట్లు దెలిపిరి. యుద్ధ మింకా కొంత కాలము సాగును. 1944 సంవత్సరము లోగా ముగియునని నాకు నమ్మకంలేదు. ఇకమీద యుద్ధ గతి ఏ రీతిగా నుండుననే సంగతి తెలిసికోటానికి క్విబెకు సమావేశాన్ని ప్రశ్నించవలెను. యుద్ధ వ్యూహమంతా అక్కడ నిర్ణయమై యున్నది. ఇటలీయిక యుద్ధములో తేనట్లే అనుకోవలెను. అది చాలా కష్టస్థితిలో నుండుటవల్ల యితర శత్రుదేశాలకు దారివల్ల పట్టి సహాయ ముండదు.

ఆల్జీరియా మీద శత్రువిమానదాడి

విశేష ప్రకటన

లండను, ఆగస్టు 27:—

శత్రువిమానాలు ఆల్జీరియా ఈ దినం ప్రొద్దు పొడవక పూర్వం ఆల్జీరియాపై దాడి జరుపగ ఆత్మరక్షణకు యత్నించెను. వాటిలో మూడింటిని మనవారు తుత్తునియలు చేశారు. శత్రు బాంబులవల్ల అతిస్వల్పనష్టం కలిగెను.

స్వెస్కును స్వాధీనపరచుకొని రష్యనులు డినీపరువంకకు పురోగమిస్తున్నారు

మాస్కో, ఆగస్టు 27:—

యూక్రేనులో ఖార్కావునుండి పడమరగా నీపరునదినరకు పురోగమనము, తూర్పున స్టాలినో వంకకు పురోగమనం, సోవియటు సేనల ముఖ్య ప్రయత్నములై యున్నవి. మాస్కోరంగ దక్షిణభాగమున ఓరెలుకు వైరృతిగా జర్మనుల ముఖ్యస్థావరమగు సెవెస్కుగారికి లోబడెను. ఈ సంగతి రష్యను ప్రకటనలోస్పష్టము గాకలదు.

జర్మనప్రకటన ఓరెలుకు వైరృతిగా యుద్ధం సాగుచున్నదని మాత్రము చెప్పెను గాని సెవెస్కు పతనమునుచెల్లడించలేదు.

యూక్రేను రంగం

యూక్రేనులో ఖార్కావుకు పడమర పోల్టావానుండి కీవుకుపోవు రైలుమార్గమును పట్టి పోయుటకు రష్యనులు చూచుచున్నారు. కీవును చేరుకొనుటయనగా డ్నీపరునదిని చేరుకొనుట. కీవు డ్నీపరు నదిమీదనున్న నగరము.

డ్నీపరు నదివంకకు త్రోసికొనివచ్చు రష్యను సైనిక సమూహములను ఎట్లయినను నిలువరించుటకు జర్మను అపారబలములను చెయ్యమన్నారు. వారి టాంకుదళములు విశేషముగా వచ్చుచున్నవి. తమపంక్తులలో దూరి సందుచేసికొన్న సోవియటు సేన యొక్క పార్శ్వభాగములపై తిరుగబడుచున్నారు. అప్పటికిని రష్యనుల ఉరవడి తగ్గుటలేదు.

ఖార్కావుకు పడమర కాటిల్వా అను ముఖ్యమైన పట్టణమును శత్రువు ఖాళీ చేసెను.

ఖార్కావుకు 50 మైళ్ల నైరృతిగాగల క్రాస్నోగ్రాడువంకకు ఒక సోవియటుసేన ఇసెలోనది లో యమీదుగా ఎత్తివచ్చుచున్నది. ఖాళీ స్థలములు లేక వారి పాదుకునూ, గ్రామములు గృహములు తుడుచుటవల్ల ప్రతిగృహమును ఒక చిన్న కోటగాచేసికొని జర్మనులు స్థెయిర్యముతో పోరాడుటకు మంచి అవకాశమున్నది.

డ్నీపరునది ఇప్పుడు సోవియటు బలములకు 60 మైళ్ళ దూరము మాత్రమే.

ఖార్కావుకు పడమర సమర మీ రీతిగా సాగుచుండగా ఖార్కావు తూర్పున, ఆగ్నేయ దిశగా స్టాలినోపై కి దూకుటకు ఒక రష్యను సేన ఉంకించుచున్నది.

మద్రాసులో బియ్యం రేషనింగు

నెవెంబరు 5 తేది నుంచి అమలుజరుగును

మదరాసు, ఆగస్టు 28:—

మదరాసునగరంలో బియ్యం రేషనింగు సెప్టెంబరు 5-వ తేదీనుండి ప్రారంభించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించినట్లు ప్రకటించిరి.

రేషనుకార్డులు పంచుట పూర్తిఅయినది. ఎ. ఆర్. పి. లెక్కలలో నమోదు అయియుండ్లలో లేనివారికి మాత్రం అందలేదు. హోటల్సు మున్నగు ఎస్టాబ్లిషుమెంట్సుకి ఫారమ్సు సరిగా పూర్తికానందున కార్డులు అందరికి యివ్వలేదని తెలియుచున్నది.

మతవిధులకు అదనంగా బియ్యం యివ్వబడును

స్వంతబియ్యం దిగుమతి రేషను పరిమితివరకే

మదరాసు ప్రభుత్వం అడ్వైజరు శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు నేడు పత్రికా ప్రతినిధులకు, మదరాసు బియ్యం రేషనింగు విధానంలో యిటీవల ప్రభుత్వంవారు గావించిన నిర్ణయములను వివరించి చెప్పిరి.

నగరానికి శాశ్వతమైన బియ్యం యిపుడున్నవి, సంపకం అయిపోయిన తమవారు పచ్చిబియ్యం నెల్లూరు జిల్లాలోనుండి (మొలకొలకులు), ఉప్పుడు బియ్యం తంజావూరు, ద. అర్కాటుల నుండి తెప్పించబడును. పచ్చిబియ్యం 3000, టన్నులు, ఉప్పుడు బియ్యం 6000 టన్నులు తంజావూరు నుండి 2000 టన్నులు దిగుమతి చేయబడును. సెప్టెంబరు 5 నుండి రేషనింగు ప్రారంభ మయినా నక, చిల్లర వ్యాపారస్థులవద్ద ఒకవారం సరకు అదనంగా నిలవయుంచుటే కాక, ప్రభుత్వ గిడ్డంగులలో ఒక నెలకు సరిబడుసరకు నిలవయుంచబడును. దీనిని బఫరుస్టాకు అందురు. రవాణా సౌకర్యాలు వానముండిగాని యిందువల్ల నైనగాని చెడినచో సప్లయి

(4 వ పేజి చూడుడు)

పరచు విషయమై అనుసరింపవలసిన విధానమును నిర్ణయించును.

ఈవిధంగ దరఖాస్తులు పంపబడిన వర్తకులవద్ద నిలవయున్న బేళ్లవిషయమును, దరఖాస్తులపై ఉత్తరువులు వచ్చువరకు వాటికి బట్టలు నూలు కంట్రోలు ఆర్డరు అనువర్తింపదు. దరఖాస్తు పంపనిమ్మట తగు ధర వచ్చినచో వర్తకుడు సరకు అమ్ముటవిషయమై ఎట్టి ఆక్షేపణలేదు.

రాజగోపాలాచారి లండను రావాలి

భారతసమస్యా పరిష్కారంవిషయమై లండను అభిప్రాయం

లండను, ఆగస్టు 27:—

లండనునుంచి ఒక ప్రత్యేకవిలేఖరి ఇట్లా వ్రాస్తున్నాడు:—

ముందు చూపుగల సంస్కారులు కొందరు భారతదేశంలో ప్రజాగాయకులతో జాతీయ ప్రభుత్వం నెలకొల్పి బర్మాపై సంరంభం సాగించటం ఉత్తమం అంటున్నారు.

మాంటుబాటన్ ఛార్జి తీసుకొనేముందు భారతసమస్య పరిష్కరించవలెనని రాజకీయవర్గాలవారు ఇప్పుడు గుర్తిస్తున్నారు. ఇంతకన్న మంచి తరుణం రాదు.

క్రిప్సు రాకమాట?

క్రిప్సు ఆరోగ్యం బాగుండలేదు. ఆయన ఇక్కడే ఉండటం అగత్యంలా కనిపిస్తుంది. అందువల్ల రాజాజీ కోరినట్లు ఆయన ఇంటికూడవచ్చే ఆశలు ఆస్థే కనిపించడంలేదు.

రాజగోపాలాచారి లండను రావాలి

పలుకుబడిగల పెద్దలు కొందరు శ్రీ రాజగోపాలాచారి విమానంపై లండను వస్తే బాగుంటుంది అంటున్నారు.

'డెయిలీ మెయిల్' రాక

"ఇండియా అడిగేమనిషి ఇతడే—ఇతని నియామకంతో ఇండియా అంతా ఉత్తేజకరమైపోతుంది" అని డెయిలీ మెయిల్ ఆశ్చర్యపడుచేసింది. లక్షలాదిప్రజలు ఇండియాలో మాంటుబాటన్ నియామకంతో సంతుష్టులౌతారని దాని తాత్పర్యంగాబోలు.

మౌంట్‌బాటన్ నియామక అంతర్యం

పర్వపవనాలు పోయాక ఇండియా సింహళదేశాలనుంచి బర్మాపై జరిపే దండయాత్రకు లార్డు మౌంట్ బాటన్‌కు సైన్యాధిపత్యాన్ని కట్టబెట్టిన విషయాన్ని అమెరికను పత్రికలు పెద్దగా ప్రకటించాయి. బర్మా, మలయా, సింగపూరులను తిరిగి వశపరచుకోవటానికి భూమార్గాన సముద్రమార్గానపోయి యుద్ధం చెయ్యాలని అవి నొక్కి చెప్పినయ్. తూర్పు ఆసియా యుద్ధాన్ని గూర్చి అంత చెప్పిన అమెరికన్ పత్రికల్లో ఒక్కటే గూడా భారత స్వాతంత్ర్యం ప్రాధాన్యవ్యూహంతో పనిచేసుకొని వున్నదని ఒక్కమాట కూడ చెప్పినపాపాన పోలేదు. ఇండియా ప్రాధాన్యం సైనికంగా జాబ్లు కళ్ళకు కనిపిస్తోంటే గాని రాజకీయంగా మాత్రంకాదు!

మౌంటుబ్రాటన్ చుంకింగు ప్రయాణం

ఛాంగేమేకుతో సంప్రదింపులు

వాషింగ్టను, ఆగస్టు 27:—

ఆగ్నేయ ఆసియా నూతన సేనాధిపతి లార్డు మౌంట్‌బాటన్ యెక్కడికో వెళ్లాడు. ఆచోటు తెలపటానికి వీలులేదట.

వెళ్ళటానికి ముందు మిత్రసైనికాధికారులు చాలమందితో మాట్లాడాడు.

చుంగకింగ్ ప్రయాణం

ఇవాళగాని రేపుగాని మౌంట్‌బాటన్ లండను వెడతున్నాడు. చుంకింగు చేరాక చాంగ్-కై-షేక్‌తో వ్యూహాన్ని గూర్చి చర్చిస్తాడు. బర్మా సంరంభానికి గాని, ఆగ్నేయ ఆసియా పోరాటానికి గాని చైనా సేవలు యెంతవరకు తోడ్పడతవో తెలుసుకోవచ్చు. బర్మా, ఇండియా, చైనాలలోని అమెరికన్ ధూసైన్యాలకు నాయకుడైన లెఫ్టినెంట్ జోసెఫ్ స్టిల్వెల్, లార్డుమౌంటు బాటన్‌గారికి డెప్యూటీ సేనాధిపతిగ ఉంటాడు. ఇందువల్ల ఆదిపర పేర్పడవలసిన ప్రతిబంధకాలు తొలగగలవు.

సిసిలీ ఖాళీచేసినపుడు అక్షనావలకష్టములు

లండన్, ఆగస్టు 27:—

సిసిలీనుంచి ఆగస్టు 5 మరి 17 తేదీల మధ్యకాలంలో సైనికులను ఖాళీచేసిన అక్షనావలలో 806 నావలను మన విమానాలు నాశనముచేసెను, లేదా నష్టపరచెనని అధికారిత్వా తెలుపుచున్నది.

బెంగాల్ ఆహారసమస్య: పరిష్కారప్రయత్నం

క్షుధార్తులు

నిన్న 26 వ తేదీని కాంబెలు ఆసుపత్రిలో 31 మందిని బెహాలా ఆసుపత్రిలో 45 మందిని క్షుధార్తులు చేర్చారు. కాంబెలు ఆసుపత్రిలో వున్నవారిలో 18 మందిన్నీ బెహాలా ఆసుపత్రిలో వున్నవారిలో ముగ్గురున్నునిన్న చనిపోయారు. కాంబెలు ఆసుపత్రినుంచీ 20 మందిని బెహాలా ఆసుపత్రినుంచి 8 మందిని నిన్న వారియిళ్లకు పంపేశారు. అని ప్రచురణశాఖ డైరెక్టరు ప్రకటించాడు.

కలరా టైఫాయిడు వ్యాధులు

కలకత్తా శాస్త్రోపదేశము హెల్తు ఆఫీసరు యీలాగున ఒక ప్రకటన చేశాడు. కలకత్తా నగరంలో కలరా వ్యాధి యింకా చాలా తీవ్రంగానేవుంది. టైఫాయిడు జ్వరంవల్ల బాధపడుతున్న వారి సంఖ్య కూడా చాలా అధికమవుతూ వుంది. గనక తమ ప్రాణాలను రక్షించుకోవడం నిమిత్తము ప్రజలందరున్ను వెంటనే కలరా, టైఫాయిడు టీకాలను వేయించుకోవలెను.

విందుల నిషేధం

ఇండియా దేశరక్షణ నిబంధనల ప్రకారం బెంగాలు ప్రభుత్వంవారు యీరీతిగా ఒక వుత్తరువుచేశారు. కలకత్తానగరంలోను ఫాక్టరీలు మిల్లులు మొదలైన పరిశ్రమాలయాలు వుండే ప్రాంతాలలోను విందులను చేయగోరే వారు ముందుగా సివిలు సప్లయిలు రీజనలు కంట్రోలరు వద్దనుంచి గాని జిల్లా మేజస్ట్రేటు వద్దనుంచి గాని పెర్మిట్లన్ను పొందితేప్ప ఏ రోజునైనా మతసంబంధమైన సంతర్పణలకుగాని సాంఘిక సంబంధమైన విందులకుగాని జరిపేయడల ఆ విందులకు 50 మంది కంటె హెచ్చుగా అతిథులను పిలువకూడదు. ఈ వుత్తరువు ఈనెల 30 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

యుద్ధం ముగినేవరకు భారతపరిష్కారం అగాలి

(:)

బ్రెండన్ బ్రాకెన్ ప్రకటన

న్యూయార్కు, ఆగస్టు 28:—

నేటిదినం పత్రికా ప్రతినిధుల సభలో భారతదేశము విషయమై అడుగబడిన ప్రశ్నకు ప్రశ్నోత్తర మిచ్చుచు బ్రిటను ప్రచురణశాఖమంత్రి బ్రెండను బ్రాకనుగారిట్లు చెప్పిరి:— యుద్ధము ముగియువరకు భారతదేశపు రాజకీయ సమస్యలగూర్చి చర్చించుటకు వీలు లేదు. కాని భారతదేశము విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారు గావించిన వాగ్దానము లన్నియు సంపూర్ణముగ పాటింపబడును. భారతదేశము ఒక ప్రధానమైన యుద్ధకేంద్రము. ఈకారణమువల్ల భారతదేశంలో రాజకీయ వివాదాలను పెంపొందించి తద్వారా యుద్ధకృషికి ఆటంకములు కలుగచేయుట తగిన కార్యంకాదు.

నిరాధారుల సమస్య

కలకత్తా, ఆగస్టు 27:—

బెంగాలులో యితర ప్రాంతాలనుండి నిరాధారులైన ప్రజలు ప్రతిరోజూ కలకత్తా నగరంలోకి బందలకొలదిగా వస్తున్నారు. ఈ సమస్యను గురించి ఆలోచించడానికి మంత్రివర్గంవారి రేపాళ ఒకసభను జరిపారు. ప్రభుత్వంవారి అన్ని శాఖల అధికారులున్నూ కూడా యీ సభకు వచ్చారు. కలకత్తాలో నిరాధారుల సమస్యను గురించి పీరు యిష్టాగోష్ఠిగా చర్చించి చాలా ముఖ్యమైన నిర్ణయాలను చేశారు.

నగరంలో ధర్మాత్ములైన వారు చాలా చోట్ల చలివేంద్రాలను యేర్పరిచారు. పీరు నిరాధారులకు ప్రతిరోజూ నా జావను పోస్తున్నారు. దీనికి కావలసిన సూకలు మొదలైన వాటిని ప్రభుత్వంవారు వీరికి సప్లయి చేస్తున్నారు. వీటిలో 62000 మంది ప్రతిరోజూను జావతాగి బ్రతుకుతున్నారు. నగరంలో పౌరులు 20000 మంది తిండి పెడుతున్నారు. వీరిలో స్త్రీలున్ను బిడ్డలున్ను మిక్కిలి హెచ్చుమందివున్నారు. నిరాధారులైన కార్మికులున్ను, ఉచ్చగిరాంగ్రున్ను కూడా వీరిలోవున్నారు. వీరిలో చాలామందిని వీలైనంతవరకు వారివారి స్థానాలకు పంపించివేయవలెనని యీ సభకు వచ్చిన వారందరున్ను అంగీకరించారు. ఈ సభలో యీ దిగువ నిర్ణయాలు జరిగాయి

నిర్ణయాలు

(1) 2000 మందికి చికిత్స చేయడానికి కొత్తగా ఆసుపత్రులను యేర్పరిచారు. వీరిలో రోగులందరిని యీ ఆసుపత్రులకు

(4 వ పేజి చూడుడు)



కావలెను

చీరాల మిషన్ ఆస్పత్రిలో, ఎల్. ఎం. పి. గ్రేడ్, తెలుగు లేడీ డాక్టరు కావలెను. అవివాహితయై కొన్ని సంవత్సరాల అనుభవంగలవారికి ప్రాముఖ్యమివ్వబడును. వివరములకు బిజినెస్ మేనేజరునకు వ్రాసికొనవచ్చును.

నోటీసులు

మద్రాసు స్మాల్ కాజు కోర్టు
సూటు నెం. 1756 ఆఫ్ 1943
వాది:—వి. ఎస్. రాజగోపాలన్.
ప్రతివాది:-మద్దాలి వెంకటరమణయ్య, గుంటూరు.

నీపైన రు 73-8-0 లు ఖర్చులతో పాటు రాబట్టుకునే నిమిత్తమై చేసిన యీ దావా 31-8-43 తేదీన ఉదయం 11 గంటలకు 8-వ జడ్జిగారి యెదుట విచారణకు వాయిదా వేయబడినదని యిందుమూలముగా తెలియజేయడమైనది.

పి. రాధాకృష్ణయ్య,
వాది తరఫు అడ్వకేటు.

పశ్చిమ గోదావరిజిల్లా అఫిషియల్ రిసీవరుగారి కోర్టులో
I. P. 216/33.
వేలం వాయిదా 27-9-43.

ఇన్సాల్వెంటు వడ్లపట్ల కొండయ్య వగయిరాలతాలూకు ఏలూరుతాలూకా కొవ్వలిగ్రామములోని భూములు పెంకుటిల్లు స్థలములు మరిన్నీ ఏలూరులోని భూస్థలము వగైరాలు ది 27-9-43 తేది పగలు 3 గంటల లగాయతు ఏలూరులో పశ్చిమ గోదావరిజిల్లా అఫిషియల్ రిసీవరుగారి కోర్టులో వేలం వేయబడును. ఆస్తులయొక్క తపశీళ్లు, ధరలు మొదలైన యావత్తు వివరములు కోర్టులో తెలుసుకొనవచ్చును.

ఏలూరు,
ది 26-8-43.
ఐ. విష్ణురావు,
అఫిషియల్ రిసీవరు,
పశ్చిమ గోదావరిజిల్లా.

బావలెను

గొప్పరకము సిగరెట్లు, బూట్ పాలిష్, సిరా, పెట్రోలు, & కిరోసిన్ బిళ్లలు, మంచివూలు, గడియారాలు వగైరాలకు ప్రతిపట్టణములోను ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు, ఆర్గనైజర్లు ఇన్‌స్పెక్టర్లు కావలెను మరియు వగైరాలకు వ్రాసి తెలిసికొనుడు. F 1 (2-35)
FEDERAL INDUSTRIES,
P. B. 330, LAHORE.

—:జాతక ఫలములు:—
జనన తేది, జనన కాల ఘడియలు, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని, 1 సం॥వరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును. ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (భయా) తణుకు. తూర్పుగోదావరిజిల్లా.

యుద్ధపరిస్థితులవలన ఆండ్రూస్ లివర్ సాల్టు ప్రస్తుతం దొరకుటలేదు కనుక కొనలేకపోయినందుకు విచారము. అంతేకాదు ఇరిస్టిలు చక్కపడ్డవెంటనే అది దొరుకుచుండి.

"లివరైట్స్"
పిల్లలకుపులో బల్వర్ధిక

గంటలపంచాంగం

స్వభాను నం॥ శ్రావణ బ॥ చతుర్దశి
1943 సం॥ ఆగస్టు 29 ఆదివారం
ఆ॥ చతు రా॥ 11-17 ఆ॥ రా॥ 11-20
వర్జ్యం ఉ॥ 10-54 ల 12-40 కు.
బ॥ అమావాస్య ఆగస్టు 30 సోమ వారం
సో॥ అమా రా॥ 1-15 మఘ రా॥ 1-52
వర్జ్యం ఉ॥ 12-36 ల 2-22 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ బ॥ త్రయో॥
శనివారము

స్వతంత్ర ఫ్రెంచిపాలకసంఘము

ఫ్రెంచి స్వాతంత్ర్య సంఘమును ఆమోదించుచు మిత్రప్రభుత్వము లిపుడు గావించిన ప్రకటనలవలన, ఆ సంఘమునుగురించి ఇంతవరకును గల సందిగ్ధస్థితి చాలవరకు తొలగిపోవును. ఈ సంఘనాయకు లగు డిగాలీ ప్రభృతులు ఫ్రాన్సువతనము నుండియుగూడ మిత్రమండలియందే నిలచి పోరాడుచుండిరి. సిరియా ఆక్రమణతో, డిగాలీసేనానికి, వెనుకటి ఫ్రెంచి సామ్రాజ్యమునం దొకభాగము పై ఆధిపత్యము గూడ లభించెను. ఆంగ్లో - అమెరికను సేనలు ఉత్తరాఫ్రికాయందు దిగుటతో, నచటి ఫ్రెంచిసైన్యములును, అధికారులును గూడ మిత్రరాజ్యములను చేరి, స్వతంత్ర ఫ్రెంచి యుద్యమమునకు మరింత బలమును చేకూర్చిరి. ఉత్తరాఫ్రికాయందలి ఫ్రెంచిబలముల నాయకు డగు జిరో సేనానియు, డిగాలీయును తమ విభేదములతొలగించుకొని ఏకమగుటతో, ఫ్రెంచిస్వాతంత్ర్య శక్తులకు ఏకనాయకత్వము గూడ లభించినది. అయినను, బ్రిటను అమెరికా లీసంఘమును స్వతంత్ర ఫ్రెంచిపాలకసంఘముగ నంగీకరించి, ఇతర మిత్రప్రభుత్వములకు వలెనే వీరికి గూడ ఆయుధములను, ఇతర సౌకర్యములను కల్పించుట కింత కాలము సంశయించుట విచిత్రముగ కనుపింపకమానదు. ఫ్రెంచినాయకులలో, జిరో సేనానికి 'పట్టము' గట్టవలెనా డిగాలీకి ఆధిపత్యము నొసగవలెనా యను విషయమున అమెరికా - బ్రిటను ప్రభుత్వముల కేర్పడిన విభేదములే ఈ యాలస్యమునకు కారణ మనుటకు సందియము లేదు.

ఇపుడైనను మిత్రరాజ్యములు, ఫ్రెంచి స్వాతంత్ర్య సంఘమును, స్వతంత్ర ఫ్రెంచి ప్రభుత్వముగ పూర్తిగ నంగీకరింపవలెను. సముద్రాంతరములయందున్న ఫ్రెంచి సామ్రాజ్యదేశములలో, ఈ సంఘముయొక్క ఆధిపత్యము నంగీకరించు ప్రాంతములకు మాత్రమే, బ్రిటిషు ప్రభుత్వ మీసంఘమును, పరిపాలనాధికారిగ నంగీకరించెను. ఈ యధికారము గూడ, మిత్రరాజ్యముల యుద్ధవ్యూహావసరముల ననుసరించి పరిమితమై యుండునని బ్రిటను, అమెరికాలు వెల్లడించినవి. ఇంతమాత్రమున నీ సంఘమును ఫ్రాన్సు దేశమునకుగాని ఫ్రెంచి సామ్రాజ్యమునకుగాని 'ప్రభుత్వ పర్యము' గ తాము అంగీకరించుట లేదని యు, దాస్యవిమోచనా నంతరము ఫ్రెంచి ప్రజలే తమ ప్రభుత్వము నెన్నుకొనవలసి యుండు రనియు, దానికే సరియగు ఫ్రెంచిప్రభుత్వముగ నంగీకరించెద మనియు అమెరికా ప్రభుత్వము ముందుగనే స్పష్టపరచెను. దీనికిని, ఫ్రెంచి స్వాతంత్ర్యసంఘము కోరినదానికిని చాల భేదము గలదనుటకు సందియము లేదు. రెండునెలల క్రింద డిగాలీ సేనాని తమ కోర్కెల వెల్లడించుచు, "శత్రులచే అనాక్రమితములగు ఫ్రెంచిపాలిత ప్రాంతము లన్నిటికిని ఫ్రెంచి సైనికబలము లన్నిటికిని, ఏకైకాధికారిగను ప్రపంచమునందన్ని ప్రాంతములయందును ఫ్రెంచి హక్కులన్నిటికి సంరక్షణకర్తగను తమ సంఘము నంగీకరింప వలెనని" గోరియుండిరి. అనగా తమ సంఘమును స్వతంత్ర ఫ్రెంచి ప్రభుత్వముగ నంగీకరింపవలెనని వారియుద్దేశము. బ్రిటను అమెరికా లీప్రకటనవలన డీగాలీగారి కోర్కెలను పూర్తిగ నంగీకరించుటకు నిరాకరించినవి,

కాని, ఈ సందర్భమున, అమెరికాయును, బ్రిటనును గూడ, ఫ్రెంచి పాలిత దేశములందలి ప్రజల హక్కుల పూర్తిగ విస్మరించుట ఆశ్చర్యము. అట్లాంటికు ప్రకటనయందీయుభయ ప్రభుత్వ నాయకులును "ప్రతి జాతియు తన కిష్టమగు రాజ్యాంగము నేర్పరుచుకొనుటకు స్వాతంత్ర్యము గల్గియుండు న"ని ప్రకటించియుండిరి. అమెరికా ప్రభుత్వ మిపుడు గావించిన ప్రకటనవలన, ఫ్రాన్సుదేశము సంబంధించి నంతవర కా సిద్ధాంతమునే తిరిగి ధ్రువపరచె నని అంగీకరింపవచ్చును. కాని, ఉత్తరాఫ్రికాయందు ఇంతవరకును ఫ్రెంచిపాలితములుగనున్న మొరాకో, అల్జీరియా, టునీసియాలయందును ప్రజల అభీష్టములు దెలుసుకొనకయే వాని కీ సంఘమును పరిపాలనాధికారిగ నంగీకరించిరి. ఈ దేశములోని ప్రజలు పలువత్సరములుగ స్వాతంత్ర్యముకొరకు ఆందోళన మొనర్చుచున్నారు. అట్లాంటికు ప్రకటన ననుసరించి ఆ దేశములయందలి ప్రజలకుగూడ స్వయంనిర్ణయాధికారమును వర్తింపచేయ నక్కరలేదా? అట్టిదేశములపై ఫ్రెంచి స్వాతంత్ర్య సంఘమునకు పరిపాలనాధికారము నొసగుట అట్లాంటికు ప్రకటనయందలి ధర్మసూత్రములకు భంగకరముగా దాళేక ఆ ధర్మసూత్రము లన్నియు కేవలము పరానుస్థానమునకు తప్ప మిత్రరాజ్యముల స్వానుస్థానమునకు కుద్దేశింపబడినవిగావా?

ఫ్రెంచిదాస్యవిమోచన కమిటీకి చైనా అంగీకారం

చుంకింగ్, ఆగస్టు 27:—
ఫ్రెంచి జాతీయ దాస్య విమోచన కమిటీని చైనా ప్రభుత్వం అంగీకరించెనని యీవాళ అధికారికత్యా ప్రకటింపబడెను.

పసిఫిక్ యుద్ధరంగం :

బైరోకోవద్ద శత్రుప్రతిఘటన తగ్గుచున్నది

సైదుతి పెసిఫికు, ఆగస్టు 27:—
రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు చెలుపుచున్నాడు.

న్యూ జార్జియాలో వాయవ్యభాగము మొనలో యుండే జపానుసేనల దుర్గమగు బైరోకో రేవువద్ద గల కోస్తా భాగము చాలావరకు యిపుడు మిత్రసైన్యాల ఆక్రమణలో నున్నది. బైరోకు సమీపమున శత్రు ప్రతిఘటన కూడా బలహీనమగుచున్నదని జనరలు మెకార్థరు కార్యాలయోద్యోగి చెప్పెను.

న్యూగినీలో సాలమోవా భూసంధికి 5 మైళ్ల దూరమగల టంబూ అఘాతమునకు కొద్ది ఉత్తరముగా రూసెల్ కొండప్రాంతము మీదికి జపానుసేనలు బలముగా దెబ్బతీసెను. గాని ప్రయోజనం లేకపోయెను.

సొన్సా అఘాతము మీద మిత్రవిమానాలు కడుతీవ్రముగా దాడిగావించెను. ఈవిమానాలు ఒక సామగ్రి నావను ముంచి 4వ పడవలను నష్టపరచెను.

సాలమోవా విమానాశ్రయంమీద మన సేనలు బలముగా దెబ్బతీస్తున్నవి.

వెల్లా లావెల్లాను బాంబు చేయ వచ్చిన శత్రువిమానాలలో 12 విమానాలు నష్టమయ్యెను.

కాంగ్రెసు నాయకులను విడిచిపెట్టాలి

అమెరికనిచ్చిన కొన్ని నోటర్ల ఆందోళన

లండను, ఆగస్టు 26:—
ఇండియా కార్యదర్శి యగు అమెరీ ఇంగ్లాండులోని బర్మింగుహాంలో చేరిన స్పార్కు బ్రూకు డివిజనునుండి పార్లమెంటుకు సభ్యుడుగా ఎన్నుకోబడిన ప్రతినిధియై యున్నాడు. ఈనియోజకవర్గములోనివో టర్లు ఇటీవల కొలదిమాసములలో చాలా బహిరంగసభలను జరిపియుండిరి. ఇండియావ్యవహారములో అమెరీగారు అవలంబించుచుండిన వ్యవహారపద్ధతి ఏవిధంగా సమంజసమైనదో వివరించి సమర్థించవలసిన దనియు అందుకొరకై యీ నియోజకవర్గమున లోకమూరు కచ్చి బహిరంగసభలో తమ చర్యను సమర్థించవలసినదనియు సవాలుచేయుచు ఒకపిటీషనునుకూడా ఆయనకు నివేదించునిమిత్తమై యీ నియోజకవర్గములోని వోటర్లు తయారుచేయుచున్నారు. ఇంటింటికి పోయి యీ పిటీషనుమీద సంతకములు చేయవలసినదని కోరుచున్నారు. ఏ కొలదిమందియో తప్ప చాలావరకు అందరూ సంతకములు చేయుచున్నారు.

భారతదేశసమస్యను పరిష్కరింపవలెనని పట్టుదల

రహదారి శ్రామికసంఘమువారు ప్రతిపాదింపనున్న తీర్మానము ఇలా క్రిందిరీతిగా నున్నది.

"భారతీయులు వారి భవిష్యత్తును వారే నిర్ణయించుకోవలెననే సిద్ధాంతము బ్రిటిష్ ప్రేమకు యూనియనుయొక్కయు కార్మికోద్యమ సంఘములవారియొక్కయు, నిశ్చితాభిప్రాయమై యున్నది. ఈ సిద్ధాంతమును బ్రిటిషు గవర్నమెంటున్ను పార్లమెంటున్ను ఆమోదించుట పంతృప్తికరముగా నున్నది. భారతీయుల స్వపరిపాలనాశేయములు యీ జేరవలయు ననియు, భారతీయులు అభివృద్ధిలోకి రావలెననియు యీసభవారు కోరుచున్నారు. నాజీలు, ఫాసిస్టులు ఓడింపబడినయెడలనే ఆశోరికలు నెరవేరును. నాజీలున్ను, ఫాసిస్టులు ఓడింపబడుటకు భారతీయులు సంపూర్ణమైన సహకారముకావాలి. కనుక, భారత దేశములోని వివిధపక్ష నాయకులతో స్నేహపూర్వకంగా నిష్కల్మషంగా సంప్రతింపును చర్చలను తిరిగి సాగించుటకు పూనుకోవలెను. ఆ విధంగా పరిష్కారం కావలసియున్న యావత్తు వ్యవహార సమస్యలను త్వరగా తృప్తికరంగా పరిష్కరించవలెను".

పొగాకువ్యాపార కార్మికసంఘమువారు తమ తీర్మానమును ఈక్రిందిరీతిగా ప్రతిపాదించెదరు:—

"ఫాసిజమునకు నిశ్చయంగా ప్రతికూలులైనవారిని కొందరిని సమకూర్చి జాతీయ ప్రభుత్వవర్గము నేర్పాటుచేయవలెను అట్టిది ఏర్పాటుచేయు నిమిత్తమై భారతీయులలో వివిధపక్షనాయకులతో తిరిగి సంప్రతింపులను సమాలోచనలను సాగించవలెను. ఫాసిజమునకు ప్రతికూలముగా జరుగుచున్న యీ సంగ్రామములో భారతీయుల సంపూర్ణ సహకారము లభించు నిమిత్తమై అట్టి సంప్రతింపులు తిరిగి ప్రారంభింపబడవలెను.

అదిన్నిగాక, బ్రేకుయూనియను నాయకులును, రాజకీయనాయకులును, ఫాసిస్టుప్రతికూలురు అయిన వారి నందరిని చెరసాలలనుండి విడుదలచేయవలెను.

ఈ విధంగా ప్రతిపాదింపబడుచున్న తీర్మానములను గనుల కార్మికసంఘమువారున్ను, ఇంజనీర్ల సంఘమువారున్ను, రైలు పనివాండ్లసంఘమున్ను బలపరచెదరు. అవి చాలా పలుకుబడిగల కార్మికసంఘములు.

ఈ క్లిష్ట విషమావస్థలో బ్రేకుయూనియను కాంగ్రెసువారి రాయలోరవర్గ మొకటి 1918 సం॥లో పంపబడినట్లుగానే ఇండియాకు పంపుటకు ప్రయత్నాలు జరుగుచున్నవని తెలియుచున్నది.

హిట్లరు ప్రధానకార్యాలయానికి బాంబు దెబ్బ

స్టాక్‌హోము, ఆగస్టు 27:—
స్టాక్‌హోములోని రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు చెలుపుచున్నాడు:—

సోమవారం రాత్రి అర్. ఏ. యఫ్. విమానాలు జరిపినదాడిలో రీచ్‌ఛాన్సలరీ అనబడు హిట్లరుయొక్క ప్రధాన కార్యాలయానికి బాంబుదెబ్బ తగిలెనని తెలుస్తున్నది. రీచ్‌ఛాన్సలరీ చుట్టుగల బ్లాకంతయు నాశనమైనట్లుండెనని స్టాక్‌హోముకు వచ్చిన ఒక ప్రయాణీకుడు జలిపెను. కొందరు యస్. యస్. సైనికులు పగలు రాత్రి యంతేను యిపుడు వీధులలో పహరా కాస్తున్నారు.

స్పెయినుకు బ్రిటను వాగ్దానాలు చేసెనా?

స్పెయిను ప్రభుత్వాధికారుల కథనం

లండను, ఆగస్టు 27:—
స్పెయిను నియంతయగు ఫ్రాంకోగారిని ఇటీవల, అచ్చటి బ్రిటిషు రాయబారియగు హోరుగారు కలసికొన్నప్పుడు, ఇరుదేశముల దృష్టిపథములను పిలైనంతవరకు సమన్వయపరచి, ఇరుదేశముల సంబంధమును బలపరచుటకు గాను యత్నము నిలపకుండ కొనసాగించుటకు వారిరువురును సమ్మతించిరని స్పెయిను ప్రభుత్వాధికారులు తెలియజేసిరి. స్పెయిను స్వాతంత్ర్యమును కుదుపు స్పెయినుసామ్రాజ్యమునకును ఏవిధముగాను బ్రిటను భంగము కలిగించదనియు, స్పెయిన ప్రభుత్వకార్యాచరణస్వాతంత్ర్యమును నిరోధించు నైఖరిని బ్రిటను అవలంబించదనియు హోరుగారు వాగ్దానము చేసినట్లు కూడ స్పెయిను ప్రభుత్వాధికారుల ద్వారా నే తెలియవచ్చు చున్నది.

హోరుగారు లండనుకు తిరిగిరాకముందు ఫ్రాంకోతో జరిపిన ఈ సమావేశములో, స్పెయిను ప్రభుత్వం తన తాటస్థ్య ధర్మమునకు విరుద్ధంగా అక్షసుదేశములపట్ల పక్షపాతం చూపర్తించిన సందర్భములను గురించి నిర్మొగమాటంగా చర్చించిరని లండనులో బ్రిటిషు ప్రముఖులు చెప్పుచున్నారు. టాంజియరులోను స్పెయినుకుచెందిన మొరాకో భాగంలోను స్పెయిను దేశంలోను గూడ ఇట్టి విదక్షణ జరిగినదని హోరుగారు ఫ్రాంకోగారికి విశదీకరించిరి. ఇట్టి సందర్భములను కొన్నిటిని ఇదివరకు స్పెయిను ప్రభుత్వమునుయొక్క దృష్టి పథమునకు తేగా సంతృప్తికరమగు చర్య గైకొనినను, మరల మరల ఇట్టి సందర్భములు పొడచూపుచునే యున్నవని హోరుగారు వక్కాణించి, మనస్తాపం చేయు ఇరువక్షములమధ్య సమానత్వం పాటించుటే తాటస్థ్యలక్షణము కనుక ఇట్టి పక్షపాత ప్రవర్తన పనికిరాదని గట్టిగా ఎరుగజెప్పిరి.

బ్రిటిషుప్రభుత్వంవారి ఆజ్ఞేపణలను హోరుగారు ఫ్రాంకోకు అందజేసినవి లండనులో వార్తలు పుట్టినవి. బ్రిటను స్పెయినుకు కొన్నివాగ్దానములు చేసినట్లు స్పెయినునుండి వార్తలు వచ్చుచున్నవి.

జర్మనీరష్యాలకు ప్రత్యేక సంధి జరగదు

రష్యా యుద్ధభారాన్ని మనం పంచుకోవాలి

బ్రిటిషు ప్రచారమంత్రి ప్రకటన

న్యూయార్కు, ఆగస్టు 27:—
బ్రిటిషు ప్రచారశాఖామాత్యులగు బ్రెండన్ బ్రాకెన్‌గారు ఈ క్రింది ముఖ్యమగు విషయములను బయట పెట్టిరి. "ప్రస్తుత బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములు ఈ మూడు రాజ్యముల ప్రతినిధుల సమావేశమును ఏర్పాటుచేయుట సాధ్యమనీ శాకు నమ్మకములకలదు. క్విబెకు సమావేశమునకు రష్యా ప్రధాని స్టాలిను రాకపోయినంతమాత్రమునను, అమెరికా సంయుక్త రాష్ట్రములలో అదివరకున్న ప్రభ్యాతి గాయబారిని తొలగించి, క్రొత్తరాయబారిని నియమించినంత మాత్రమునను, రష్యాలో మిత్రమండలి సంబంధములు చెడినవనికాని రష్యా జర్మనీతో ప్రత్యేకముగా సంధిచేసికొనునని కాని అర్థములు తీయరాదు.

రష్యాకు సహాయము

రష్యనులు మహత్తర విజయములు చూరగొనుచున్నప్పటికిని రష్యాలో కావలసినంత జర్మనుసైన్యము ఉన్నది. ఆ సైన్యమును కపటోపాయ ధురీణులును సమరతంత్రనిపుణులును అగు సేనానులు నడుపుచున్నారు. ఈ సంవత్సరంలో రష్యాపై జర్మనీ అతి భీషణముగా విజృంభించగలదని నాకు తోచుచున్నది. రష్యా ఇదివరకే అవధిమితమగు త్యాగము చేసినది. యుద్ధభారమును మనము కొంతపంచుకొని రష్యాకు సహాయపడవలెను."

ఇటలీ యుద్ధవిరమణాతురత

ఇటలీ ప్రభుత్వాధిపతి యగు బడాగ్లియోగారు తమ దేశమును యుద్ధమునుండి తప్పించుటకు చాలా ఆరాటపడుచున్నారు. ఎందుకనగా యుద్ధ మెక్కువగా పాగిన కొలది ఇటలీ ఎక్కువ నష్టమునకు గురి కావలసి వచ్చును."

చర్చిలు రూజ్‌వెల్టు సాలినుల సమావేశం

లండన్, ఆగస్టు 28:—
చర్చిలు రూజ్‌వెల్టు స్టాలినుగార్లు సంప్రతింపులు జరిపెదరనియు లేక ఈ మూడు రాజ్యాల ప్రతినిధులు సంభాషణలు జరిపెదరను ప్రాముఖ్యమగు ప్రకటన ఈ నారాంతంలో గావింపబడవచ్చునని డెయిలీమెయిలు ప్రత్యేక న్యూయార్కు విలేఖరి ఆపత్రికకు వ్రాసెను.

తూర్పురాష్ట్రముల ఆహారవ్యవహార మండలి

రాష్ట్రప్రభుత్వాలకు సర్ జే. పి. వత్సవాగారి సలహాలు

కలకత్తా, ఆగస్టు 27:—
ఇండియాలోని తూర్పుప్రాంత రాష్ట్రములకు సంబంధించిన ఆహారవ్యవహార మండలి శీఘ్రముగ యేర్పడుచు కలకత్తాలో వైస్రాయి కార్యవర్గ ఆహారశాఖాధ్యక్షులగు సర్ జె. పి. వత్సవగారి అధ్యక్షతను సమావేశమైనది. తూర్పు రాష్ట్రాల ఆహార వినియోగ కమీషనరగు మ్యాయూర్తి హెచ్. బి. యల్. బ్రౌండుగారును ఇండియా గవర్నమెంటువారి ఆహారశాఖా డైరెక్టరు జనరలగు బి. ఆర్. సేనగారును, బెంగాలు ప్రభుత్వ ఆహారశాఖ మంత్రి హెచ్. యస్. సుహ్రావర్దిగారును, అస్సాము ప్రభుత్వ వ్యవసాయశాఖామంత్రి యస్. కే. దత్తాగారును, బీహారుగవర్నరుయొక్క సలహాదారగు ఇ. సి. ఆన్నోర్జుగారును ఒరిస్సాప్రభుత్వకార్యదర్శియగు సి. యస్. జాగారును మరికొందరును హాజరైరి.

సభను ఉపక్రమించుచు సర్ జే. పి. వత్సవగారిట్లు చెప్పిరి:—

పంటలను పైరులను ఆయారాష్ట్రాధికారములనుబట్టిగాక, యీ తూర్పుమండలిలో చేరిన అన్నిరాష్ట్రాలయొక్క సమష్టి అవసరములను బట్టి నిర్ణయించి ఒక ప్లాను ప్రకారముగా వృద్ధిచేయవలెను. రవాణాల సౌకర్యమును కూడా అదే విధముగా కంట్రోలుచేయవలెను. ఆహారవస్తువుల రేటు నింగ అమలుజరుపవలెను. యుద్ధపరిస్థితులలో ఏరాష్ట్రమున కారాష్ట్రము స్వయం సంభరితముగా స్వయం సమృద్ధిగా పంటలను పండించి నిల్వచేసికొనుటకు వీలులేదు. ఇరుగుపొరుగు రాష్ట్రాలకు కొన్నింటికి కావలసిన సరకులను సప్లయి చేయకుండా నిల్వచేసికొనుటకు వీలులేదు. ఎక్కువయున్న ఆహారధాన్యాలను ప్రక్కనుండేరాష్ట్రాలకు నిరంతరంగా రవాణా చేయుచుండవలెను లేనిచో ఇండియా గవర్నమెంటువారే స్వతంత్ర అధికారము నవలంబించి రాష్ట్రీయ వ్యవహారములలో జోక్యము కలుగజేసికొనవలసి వచ్చును.

ఈతూర్పురాష్ట్రమండలిలో చేరినరాష్ట్రములలో ధాన్యముల ధరలు ఒక్కటై ప్రమాణములో ఉండవలెను.

ఈవిషయమును నేడు మనము చర్చించవలసియున్నది. ఇంతకు పూర్వము కోతకోయబడియుండిన పంట ధాన్యమునకు ఒకటి రెండు ధరలను నిర్ణయించవలెను. అన్నిరాష్ట్రాలవారు కలసి నిర్ణయించాలి. రాబోయే క్రొత్త పంట విషయంలో కూడా ఇట్టి పద్ధతే మనము నిర్ణయములు చేయవలెను.

రేషనింగు పూర్తిగా చెయ్యాలి

బస్తీలన్నింటిలో రేషనింగు పూర్తిగా అమలులోనికి రావాలి. రేషనింగువల్ల ప్రజాబాధలు చాలా తొలగిపోగలవు. రోజు 1 కి 1 మనిషి 1 కి 1 పౌను ధాన్యం చొప్పున సప్లయి చేస్తే కలకత్తాకు సంవత్సరానికి 5 లక్షల టన్నుల ధాన్యం చాలును. కలకత్తాలోని 80 లక్షల జనానికి ఆ ధాన్యం సరిపోవును. రాబోయే 8 మాసాలలోను బయటనుంచి తెప్పించే యత్కించిత్ ధాన్యం సప్లయి ఇంతకంటె ఎక్కువ కాయుండదు. కలకత్తాలో రేషనింగు చక్కగా పనిచేస్తే అందువల్ల ప్రజలలో ఏర్పడే చిత్త సంస్కరణము చాలా దివ్యంగా ఉండును. పెద్ద నగరాలలోనే కాగా రాష్ట్రమంతటను రేషనింగు జరగాలి.

బెంగాలురాష్ట్రంలో 88 లక్షల టన్నుల బరిపంట పండుచున్నది. ఇతర రాష్ట్రాలనుంచి బెంగాలుకు 8½ లక్షల టన్నుల ధాన్యం సప్లయి చేయబడుటకు ప్లానులు తయారుచేయబడెను. బెంగాలురాష్ట్రంలో పండేపంటలో 20 వ వంతుమాత్రమే బయటరాష్ట్రాలనుండి తెప్పింపబడును. కనుక, బెంగాలులో పండిన పంటయే బెంగాలు ప్రజలకు ముఖ్యాధారము. కనుక బెంగాలులోని పంటను గవర్నమెంటువారు వశపరచుకోవాలి. ఆ పంటధాన్యాన్ని ప్రజలకు పంచిపెట్టి అమ్మవలెను. ఇతర రాష్ట్రాలనుండి రవాణా చేయుటకు సాధ్యమైన కొద్దు పంటనుకూడా వశపరచుకోవాలి.

ఈ విధంగా పండినపంటను వశపరచుకొని ప్రజలకు సవ్యంగా విభజించేవిధంగా సర్కారు సిబ్బందిని సక్రమంగా ఏర్పాటు చేయవలెను. అవస్యంలేకుండా అంగుడు కావలసిన ఉద్యోగులను నియమించవలెను.

సరకులను రవాణాచేయుటలో గమాబాటీలను సవ్యంగా వినియోగించుకోవాలి. మనకు సప్లయిచేయబడే వాగనులు సరిగా ఉపయోగించుకొన బడుటలేదని రైల్వే అధికారులు చెప్పుచున్నారు. ప్రతి రాష్ట్రమును సీలు సప్లయి డిపార్టుమెంటుకు సంబంధించిన రవాణా ఆఫీసరొక రుండవలెను.

బల్గేరియా రాజును చంపుటకు ప్రయత్నం

హిట్లరును చూచి తిరిగి వచ్చుచుండగతుపాకిళ్ళుపులు

న్యూయార్కు, ఆగస్టు 28:—
మంగళవారము రాత్రి బల్గేరియారాజు బోరిసుగారు హిట్లరును చూచి సోఫియాకు తిరిగివచ్చి తన మోటారుబండిలో ఎక్కుచుండగ ఎవరో ఒకరు అతనిపై తుపాకి గురిపెట్టి మూడుసుండ్లు ప్రేల్చెననియు, అతని పాట్టకు కండుదెబ్బ తగిలెననియు అతనిస్థితి ఆందోళన కలుగజేయుచున్నదని న్యూయార్కు టైమ్సు పత్రిక బ్రిటిషు విలేఖరి ఆ పత్రికకు ఒక వార్తపంపెను. బాల్కను రాజ్యాలనుండి తన కివిడయమై రూఢి వర్తమానము అందినట్లు ఈ విలేఖరి తెలుపుచున్నాడు. ఒక పోలీసు ఉద్యోగి తుపాకి ప్రేల్చెనని కూడ ఇతడు సూచించెను.

మా ఫ్రెంచి ఆర్టు ఫోటోలు చూచినగాని మీరు ఆధునిక పురుషులు కాలేరు
వెల 100 రూ. 20/-లు.
20 రూ. 5/-లు.
పోస్టేజి, వ్యాకింగులకు రు 0-8-0 ల స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.
F-3(2-35)
FEDERAL INDIA CO,
(Photo Dept.) No. 233, Lahore.

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు
"విపరైక్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు ఉంగరనెరసినవలే, అమాంతాగ్రంగా నల్లగా మనిషిలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా ఖ్యాతి వహించబడి నిష్ఫలమగుచేయబడినది. రంగుచేయడం మాని వెయ్యండి. నేటినుంచే విపరైక్ వాడడం ప్రారంభించండి. పెద్ద టిన్ రు 3-4/-లు, చిన్నటిన్ రు 2/- మూడుటిన్‌లు గంటలోపల్లో ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, వైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జే. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీటు, తిరుపతి.

క్రొత్త జీవితము
అతిమాత్ర వ్యాధుల నుండి విముక్తి

అతిమాత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములతరబడిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయాబెటిక్, 30 వ శతాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేసిపార్సుచేయబడినది. తారతమ్య గురుత్వము (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును.

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.



లోకలడిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, యెస్‌ప్లనేడ్, మద్రాసు.

అనేక విషయములందు ఉచిత క్రొత్త పోకడలకు డయాబెటిసునకు, పోస్టుబాక్సు నం. 55, డిల్లీకి వ్రాయుకొనుడు.

గొప్ప తరగతి గడియారాలు
తక్కువ ధరలకు

గడియారాలు దినమంతా పూర్తిగా నిలచిపోయినా మేము సరకరణకై అమ్ముచున్నాము. భద్రతమైన శాలంచాపును. 5 సం॥ లు గ్యారంటీ క్రోమియం కేసు రిస్టువాచి కూ. 16-8-0 గోల్డ్ కూ. 18-8-0, లేడీస్ వాచి కూ. 20/- రోల్డు గోల్డు కూ. 25/- ఇంగ్లాండ్ లెవర్ కూ. 30/- శ్రేష్ఠమైనది. 4 అంగుళ్ళ గలది కూ. 35/- రోల్డు గోల్డు 10 సం॥ గ్యారంటీ కూ. 38/- పోస్టేజి అ. 10/- పరిటిలో ఆర్డరుయిచ్చినా పోస్టేజి ఉచితము.
H. DAVID & Co., (A. P.)
Post Box No. 11424, Calcutta.

టి. సి. యస్. గోల్డ్ మెటల్ సినిలోలకులు

జత 1½ రు. 3/- 12 జతలవరకు వి. పి. ఖర్చు 10 అ. టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని, 280, వాల్‌టాక్సురోడ్డు, పెద్దుచెట్టు, మదరాసు.
ఏజంట్లు:—శ్రీ కె. యస్. రిద్దప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను వుంచుతుంది.

బిడ్డలకు కూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కం పౌడరు

CUTICURA TALCUM POWDER

కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మమ్మగారూ! ఎప్పుడు చెన్నపట్నం నేను మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.

లక్ష్మమ్మ:—పొదక్కా! ఏమంటారా! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారిక్కొట్లో కలరుకుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంతేత ఆకథ!

సరస్వతి:—ఆ అడ్రసు నాకుగూడ చెప్పుమా చెప్పించుకుంటాను.

లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

లైఫ్రన్ అనగా నేమో తెలియునా? గొప్ప మూలికా బలవర్ధక కౌషధము (Tonic). సమస్త జనులును వాడవచ్చును. జబ్బుపడి యెండుకుపోయినవారికి యిది అమృతము వంటిది. ఆయుర్దాయమును పొడిగించును.

వెల రు. 2—0—0.

శివ్రన్ అండ్ కో., తణుకు.

మిక్కిలి లాభకరమైనది

బకింగ్‌హాం & కర్నాటిక్ కంపెనీ, లిమిటెడ్

వారిచే తయారుచేయబడిన

బి. 4992 చలవచేయని లాంగ్‌క్లాత్ (గుడ్డను) కొనుడు

చాల చౌక, ఎక్కువకాలము ఉండును. పర్టింగులకు ఇంటిలో అనేక యితర ప్రయోజనములకు పనికివచ్చును



ఇతరవూళ్లలో చిల్లరధర గజము 10 అణాలు కంటే హెచ్చులేదు

దక్షిణ ఇండియాలో చిల్లరదుకాణము లన్నిటియందు దొరకును.

మీరు కొనేముందు గుడ్డపై ఈగుర్తు చూచుకొనండి.

ఆనంద బ్రదర్స్

మాన్యుఫాక్చరర్ల ఏజంట్లు, డిస్ట్రిబ్యూటర్లు:

334, తంబుచెట్టి వీధి,

జి. టి. మద్రాసు.

మా బొంబాయి ఆఫీసును ఈ క్రింది ప్రదేశమున స్థాపించితిమని తెల్పుటకు సంతోషించుచున్నాము.

లాల్‌గిర్ ఛేంబర్స్,

టాప్‌ఫ్లోర్ - టామరిండ్ లేన్,

ఫోర్టు - బొంబాయి.

టెలి { ఫోన్: 25668
గ్రాం: 'ANANDBROS' Bombay.

బెంగుళూరు ఆఫీసు: మైసూర్ బ్యాంక్ భవనములు, అవెన్యూరోడ్డు, బెంగుళూరు సిటీ.

డిపోలు: బెజవాడ & బోలాపూర్

ఉచితము! ఉచితము!

ప్రశస్తమైన లివర్ రిస్టువాచీలు స్విడ్జర్లాండులో తయారైనవి.

10 సంవత్సరములు గ్యారంటీ.

రు. 1000 లు పందెము అద్భుత పరిశోధన

మ్యాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మ్యాజిక్, మెస్మరిజం వల్ల తయారుచేయబడినది. దీనిని ధరించినవారు ఎటువంటి అసాధ్యకార్యము నైన సునాయాసంగా సాధించగలరు. అది దొంగతనం నుండైనా తప్పిస్తుంది. దుష్టగ్రహాల బారినుండి తప్పిస్తుంది. విరోధుల్ని సైతం మిత్రులుగా చేస్తుంది. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగాలలో జయం. పుష్కలంగా ధనాన్ని ఆర్జిస్తారు. వేయేల యిది కేవలం అంగరక్ష.

వెల రు. 1-15-0. ప్యాకింగు, పోస్టేజీలకు రు. 0-13-0 లు అధికం.
రు. 5-0-0 లకు. 3 రు. 18-0-0 లకు. 12

ఈ ఉంగరాన్ని అందరు కొనేటందుకుగాను మా యేజంట్లపు ఒక నిజమైన చేతిగడియారాన్ని ఉచితంగా యివ్వ నిశ్చయించుకుంటిమి. ఈ గడియారం అందంగా నుండును. 10 సం॥లు గ్యారంటీ యివ్వబడును.

ఒకటి చేక రెండు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఖర్చులు రు. 0-13-0. అధికము. మూడ్నుండి ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఉచితము.

మా ఏజెంట్లను ప్రోత్సహించుటకుగాను యీ గడియారాన్ని బహుమతిగా యిస్తున్నాము. గ్యారంటీ చేయబడిన కాలంలో నిలిచిపోయినచో ఉచితంగా, మా స్వంత బాధ్యతపైన బాగుచేయించెదము. E (2-8ఎ)

EASTERN ARTS ACADEMY,
A. NO. 233, LAHORE.

సంస్కృతంపై దాడి

హెడ్‌మాస్టర్లకు గుంటూరుబోర్డు ఆఫీసరు తాఖీదు

(మా విలేఖరులవద్దనుండి)

చీరాల, ఆగస్టు 25:—

క్రమక్రమముగా గుంటూరు జిల్లాబోర్డు హైస్కూళ్లలో సంస్కృత తరగతులు ఎత్తివేయవలెనని జిల్లాలోని హెడ్‌మాస్టరు లందరికి గుంటూరుజిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారు ఈ క్రింది విధంగ ఒక వుత్తరు వును పంపిరి:—

"గత సంవత్సరముల లెక్కలు చూడగా సంస్కృతభాష అభ్యసించు విద్యార్థులు కొద్దిమంది యనియు, ఆ కొద్దిమంది విద్యార్థులకుగాను జిల్లాబోర్డు ద్రవ్యము ఖర్చు చేయబడుచున్నదనియు తెలుస్తున్నది. అందువల్ల బాపట్ల, దుగ్గిరాల హైస్కూళ్లలో తప్ప తదితర అన్ని హైస్కూళ్లలో రాబోవు అరు సంవత్సరములలోపల సంస్కృత తరగతులు క్రమేణి తీసివేయుటకు నిశ్చయము చేయబడినది. ప్ర 1943-44 సంవత్సరమునుండి 1 వ ఫారంలోని సంస్కృతం తీసివేయబడును. అందువల్ల ముదివరకే సంస్కృతం ప్రారంభించిన విద్యార్థులకు యిబ్బంది ఉండదు. గాన ఈ సంవత్సరమునుండి 1 వ ఫారంనుండి ఎవరు సంస్కృతభాషను అభ్యసింపకుండునట్లు ప్రతిహెడ్‌మాష్టరు చూడవలెను. II వ ఫారంలో యిప్పుడు చదువుచున్న విద్యార్థులకు వారి ఒక వేళ ముందుసంవత్సరము పై తరగతికి ప్రమోషను పొందలేనియెడల వారికి 1944-45 సం॥లో II వ ఫారంలో సంస్కృతం చదువుటకు అవకాశం ఉండదని తెలుపవలె"నని స్పెషలు ఆఫీసరుగారు తమ తాఖీదులో సూచించిరి.

లోగడ బోర్డు హైస్కూళ్లలో సంస్కృత పండితులు తీసివేయబడుదురని స్పెషల్ ఆఫీసరుగారు ఉత్తరువులు చేసినప్పుడు, ప్రజలు, ఉపాధ్యాయులు, పత్రికలు అరోపణచేసెను. ప్రభుత్వమువారికి విజ్ఞప్తులు చేయబడెను. అందుమీదట ప్రభుత్వమువారు, యిదివరకే ప్రారంభించిన విద్యార్థులకు సంస్కృతభాష బోధనకు యిబ్బందిలేకుండల స్పెషల్ ఆఫీసరుగారి ఏర్పాటులకు తమ ఆక్షేపణ లేదనిరి. కాని లోగా జరిగిన సాధారణ సమావేశములో డివిజనల్ ఇన్‌స్పెక్టరు, గుంటూరుమండల విద్యాధికారి సూచించిన పద్ధతులను ముందుగా ప్రయత్నించిచూడమని ప్రభుత్వమువారు స్పెషల్ ఆఫీసరుగారిని కోరిరి. అవి యేమనగా, గుంటూరు జిల్లాలో కొల్లిపర, గురిజాల, పెదకాదిపాడు హైస్కూళ్లలో సంస్కృత పండితులను తీసివేసి సంస్కృతం చదువగల తెలుగుపండితులను నియమించుట ఇతర హైస్కూళ్లలో సంస్కృత పండితులను నియమించుట స్పెషల్ ఆఫీసరుగారు యిచ్చిన పై ఉత్తరువు గవర్నమెంటువారు యిచ్చిన పలుకోరు వ్యతిరేకమని పలువురు భావించుచున్నారు.

వేండ్ర రైల్వేస్టేషను తగులబెట్టినకేసు

ఏలూరు, ఆగస్టు 26:—

గత ఆగస్టు (1942) 16 వ తేదీరాత్రి వేండ్ర రైల్వేస్టేషను రికార్డులు, టెలిఫోను యంత్రములు తగులబెట్టిరనియు, స్టేషను సమీపంలో బ్రిడ్జికి నష్టముకలుగచేసి పట్టాలు కొన్నితీసివేసిరనియూ, ఇం. పి. కో 147 సెక్షను డిఫెన్సుఆక్టు 3 వ (4) సెక్షన్ క్రింద నేరముమోపబడిన, శ్రీయుతులు 1. మురుడి వెంకట్రాము, 2. చెందుకూరిసుబ్బరాజు, 3. పాగి వెంకట్రాజు, 4. పాగి సత్యనారాయణరాజు, 5. పాగి విశ్వరాజు, 6. పగేసిన బంగారాజు గార్ల కేసు నిన్నటినుండి ప. గో. జిల్లాజడ్జీగారిచే విచారింపబడుచున్నది.

నిన్నటిరోజున, గ్యాంగుమెంబరు బతేప్రకాశం. బత్తెన ఏసుదాసు, గ్యాంగుమేస్త్రీ తేనిదానియేలు సాక్షులుగవిచారింపబడిరి. వారు స్టేషనారికార్డులు తగులబెట్టుటకు వచ్చినవారిలో, నిందితులు కలరని చెప్పివారిలో 3,5,6 నిందితులను గుర్తించిరి విచారణ యింకనూ కొనసాగుచున్నది.

వెనుకొండలో తాలమానపరిస్థితులు

వెనుకొండ, ఆగస్టు 26:—

సుమారు వారమదినములుగా ఎండ చాల తీక్షణముగా కాయుచున్నది. కాగా ఆకాశము నిర్మలముగనున్నది. వర్షమువచ్చు సూచన లేమియు లేవు. కుప్పీపంటలు, పండు ఆశ పూర్తిగా పోయినది. కాగ్రీకపు పంటమాట చెప్పనక్కరలేదు.

ఈ యేడు వరి పూర్తిగా ఎండిపోయినది. త్రాగునీటికి చాల కష్టముగా నున్నది. బావులనీరే త్రాగుటకు ప్రారంభమైనది.

ఇండియన్ ఫైన్ ఆర్ట్సు సంఘము

మదరాసు, ఆగస్టు 28:—

పైసంఘమువారి యాజమాన్యమున రేపు ఆదివారము (29-8-43) సాయంత్రము 5 గంటలకు విజ్జోరియా పురవుండపమున కుమారి రుక్మిణి భరతనాట్య అభినయము గావించును.

హైద్రాబాదు రాజకీయ ఖైదీల విడుదల

పండిత నరేంద్రజీగారి అరెస్టు

(మా విలేఖరులవద్దనుండి)

హైదరాబాదు, ఆగస్టు 25:—

శ్రీయుతులు హరిశ్చంద్ర హెడా, వి. బి. జోషి, ఆర్. కె. కులకర్ణి, వి. గణేశ్ దేశపాండ్యా, హీరాలాల్, కోటాన రాఘవేంద్రరావుగార్లు నిన్నసాయంత్రం హైదరాబాదు సెంట్రలు జైలునుండి ఎట్టివరకులు లేకుండ విడుదలచేయబడిరి. వీరందరు రాజకీయఖైదీలు. 1942 ఆగస్టునుండి జైలులో నున్నారు. హైదరాబాదు జైళ్లలో యింకా రాజకీయఖైదీలు యింగను 5 గురు ఉన్నారు.

పండిత నరేంద్రజీగారి అరెస్టు

నిజాంరాజ్య ఆర్యప్రతినిధి సభయొక్క కార్యదర్శిగానైన పండిత నరేంద్రగారిని హైదరాబాదు పోలీసులు మొన్నసాయంత్రము సభాకార్యాలయమువద్ద హైదరాబాదు డిఫెన్సు రూల్సులోని 37-వ సెక్షన్ క్రింద సుబ్బర్గాలో వారిచ్చిన యొక యుపన్యాసమునకై అరెస్టుచేసియుండిరి. నరేంద్రగారిని కోర్టులో హాజరుపెట్టగా కోర్టువారు జామీనువిూద విడుదలచేసిరి.

కేసు విచారణ సుబ్బర్గా సుబేదారుదగ్గర జరుగును.

స్టాండర్డు క్లాతు దుకాణములు

నగరములోను, జిల్లాలలోని తాలూకా పట్టణములలోను నిజాం ప్రభుత్వమువారు స్టాండర్డు క్లాతు దుకాణముల తెరచిరి.

కలరా

నగరములో కలరాకలదు. అక్కడక్కడ కొందరు కలరా వ్యాధిచే బాధపడుచున్నారు.

కృష్ణాష్టమి ఉత్సవము

అప్పుజల్ గంజి నమక్ నగర ఉన్న బాలసరస్వతి ఆంధ్రభాషా నిలయములో శ్రీకృష్ణాష్టమి శ్రీ కౌసూరి సుగుణభూషణరావుగారి అధ్యక్షతక్రింద జయప్రదముగా జరిగినది. శ్రీ సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారు, నటరాజశర్మగారు లక్ష్మీకాంతి కవిగారు, వంగీపురం నరసింహాచార్యులుగారు గీతారహస్యమును గురించి మాట్లాడిరి. శ్రీ కృష్ణాష్టకతారమును గురించి మాట్లాడిరి. శ్రీ యార్లగడ్డ ఇందిరాదేవిగారు సభా ప్రారంభమున వీణాగాన మొనర్చిరి.

వేమన ఆంధ్రభాషా నిలయమున కూడ శ్రీ కృష్ణజన్మదినోత్సవము జరిగినది. ప్రముఖ సాధు శ్రీనివాసశాస్త్రిగారు శ్రీ కృష్ణపరమాత్మ గీతా సందేశమును గూర్చి యాన్యసించిరి.

మల్లిపూడి దొంగనోట్ల కేసు

మరొక రు 4½ లక్షల నోట్లు దొరికినవి

ఏలూరు, ఆగస్టు 26:—

గతనెల 15 తే పెదగొంజ పోలీసుస్టేషనుపై సంబంధించిన పోలీసు హెడ్ కానిస్టేబిలొకడు ఒక చోరీ కేసు దర్యాప్తు సందర్భమున తణుకుతాలూకా మల్లిపూడిలో నుకి మెట్ల సాంబయ్య అను వకని యిల్లు సోదాచేయగా, అందు భూస్థాపితమైన పదమూ తయారుచేయబడిన రు 8½ లక్షల దొంగనోట్లు (రు 100, రు 10, రు 1) కొన్ని రంగులు, నోట్లస్టాంపులు పరికరాలు దొరకిన సంగతి యిదివరలో ప్రకటింపబడియున్నది. ఈ సందర్భమునే పోలీసువారు దర్యాప్తు చేయుచుండగా ఈనెల 6 వ తేదీని మల్లిపూడివద్దనే గ్రామస్తుని కాలువలో 2 ట్రంకు పెట్టెలు దొరికినవి. అందు మరొక ½ లక్ష రూపాయిల దొంగనోట్లు, కొంతపరకూ తయారుచేయబడినవి దొరకినవి.

ఈకేసులో పోలీసువారు తణుకు మేజస్ట్రేటు గారిఎదుట 1. నుకిమెట్ల సాంబయ్య, 2 నుకిమెట్ల రామిరెడ్డి, 3 నుకిమెట్ల పత్తిరెడ్డి, 4. నుకిమెట్ల వీరరెడ్డి, 5. పత్తిరెడ్డి, 6 ఏలూరు వైరవమూర్తి, 7. చింతా సోమిరెడ్డి, మరొకనిపై ఛార్జిషీటు దాఖలుచేసి, చింతా సోమిరెడ్డిని తప్ప మిగిలినవారినందరిని అరెస్టు చేసి రిమాండులో నుంచినారు. ఈ ప్రయత్నమునకంతకూ మూలకారకుడని తలపబడుచున్న చింతా సోమిరెడ్డి పరారై, యితరులకు పోలీసువారికి దొరకలేదు. ఈ కేసు స్పెషల్ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ జె. అప్పయ్యనాయుడుగారు దర్యాప్తు చేయుచున్నారు.

ఏలూరులో స్టాండర్డు క్లాత్ డిపో

ఏలూరు, ఆగస్టు 26:—

మద్రాసు రాష్ట్రీయ చేనేత పారిశ్రామికుల సహకార సంఘము వారిచే, ఈ పురమందు స్థాపింపబడిన, చేనేత స్టాండర్డుక్లాతు విక్రయశాలకు జిటియోదయము ఈ జిల్లా కలెక్టరు శ్రీ రా॥ బి॥ టి. ఎస్. రాజమయ్యగారు ప్రారంభోత్సవము జేసిరి.

అనంతరము శ్రీ కలెక్టరుగారు శ్రీ పూడగ వెంకట్రావు సంతులుగారిచే నెలకొల్పబడిన మిల్లు స్టాండర్డుక్లాతు విక్రయశాలకు ప్రారంభోత్సవము జరిపిరి.

ఏలూరులో ప్రసూతి శిశుసంరక్షణ కేంద్రము

ది॥ బి॥ మోతే గంగరాజు జమీందారుగారి భూరివిరాళం

(మా విలేఖరుల వద్దనుండి)

ఏలూరు, ఆగస్టు 25:—

ఏలూరు పురపాలక సంఘము వారి చే క్రొత్తగా నెలకొల్పబడిన ప్రసూతి శిశు సంరక్షణకేంద్రము నేటియుదయం యిదివరకు మ్యూనిసిపలు హెల్త్ఆఫీసుగా యుండిన భవనమందు పురపాలకసంఘాధ్యక్షులగు శ్రీ రావు బహదూరు దామరాజు వెంకట్రావు పంతులవారి పతీమణి శ్రీమతి కమలమ్మగారి చే ప్రారంభింపబడెను. ఈ కేంద్రము నందు ప్రస్తుతము నల్గురుస్త్రీలు ప్రసవించుటకు తలయూ ఏర్పాట్లు గావింపబడినవి.

ఈ ఏర్పాటు చాలదుగాన అచిరకాలములోనే కనీసము 12 గురు స్త్రీలకు ఏర్పాట్లు చేయుటకు వీలగునట్లు ప్రసూతి కేంద్రమునకు భవనము నిర్మించుటకు శంఖుస్థాపన మహోత్సవము నేటి యుదయము ప. గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ రా॥ బి॥ టి. యస్. రాజమయ్యగారిచే గావింపబడెను.

శ్రీ కలెక్టరుగారు శంఖుస్థాపన చేయుమా, హైకోర్టుగారి నిమయమున దీక్షవహించి పనిచేయుటవలన తప్పక కేంద్రము అచిరకాలములోనే నిర్మింపబడగలదని ఆశించుచుంటిననియూ, ఈ కేంద్ర నిర్మాణము అంతయూ శ్రీ ది. బ. మోతే గంగరాజు జమీందారుగారు పూనికొని, స్వర్గీయురాలైన తమ భార్య శ్రీమతి మోతే సోమమ్మ జమీందారిణి పేరట నొక శాశ్వతస్మారకచిహ్నము నెలకొల్పెదరని ఆశించుచున్నానియూ నుడివిరి.

శ్రీ గంగరాజు జమీందారుగారు తాము ఇందులకు రూ 10000/- విరాళ మొసంగి వెళ్ళయించినట్లు తెల్పిరి.

తిరుపతిలో రేషనింగు

నెవ్వంబరునుండి అమలులోనికి వచ్చును

తిరుపతి, ఆగస్టు 25:—

తిరుపతిలో బియ్యము, కిరోసిను రేషన్ పద్ధతిప్రకారము, విక్రయింపఏర్పాటు కొనర్చ ఒకకమిటి యేర్పరుకొనబడును. సెప్టెంబర్ మొదటితేదినుండి తిరుపతిలో రేషనింగు అమలులోనికివచ్చునని తెలియుచున్నది.

తిరుపతి పట్టణములో బియ్యము యిరవై 15 రోజులకుపై స్టాకున్నదట. కాని బయట ప్రదేశములనుండి బియ్యము కొనుటకు పెక్కుమంది ఇచ్చటికి వచ్చినందువల్ల ఈ నగరవాసులకు సస్లయిబియ్యమై కష్టముగాయున్నది. అన్ని స్టోర్సులోను, నీదవారి సత్రాలలోను బియ్యము యిచ్చుచున్నారు. కాని అధికకష్టముతో కొనవలసి వస్తున్నది. సెప్టెంబరు 15 వ తేదికి పైచిత్త కోటాలు మొదలగును. అప్పుడు పల్లెటూరు కొండము బియ్యపు సమస్య తీర్చునని ఊహింపబడుచున్నది.

తిరుపతిలో స్టాండర్డు గుడ్డలు 6 సాధులలో అమ్మబడుచున్నది. మొదటిసారి వచ్చిన 6-6-2 గుడ్డలు మొత్తము అమ్మివేయబడినది. ఇప్పుడు వేరు రకమైన స్టాండర్డు గుడ్డలు అమ్మబడుచున్నవి.

శ్రీ యస్. యస్. వరదాచారిగారి అలవెన్సు

తిరుపతి, ఆగస్టు 24:—

మాజీ పార్లమెంటరి కార్యదర్శి శ్రీ యస్. యస్. వరదాచారిగారికి మదరాసు ప్రభుత్వమువారు డిటిన్యూ అలవెన్సు యివ్వుటకు నిరాకరించిరని తెలియుచున్నది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 25:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం	84-0-0	86-8-0
,, ,, ,,	88-0-0	90-0-0
,, జహాయధర ,,	88-0-0	90-0-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కుకరకం స్టాకులేదు

ఎక్స్‌పెల్లర్	164-0-0	
టెంకాయనూనె 88 పౌనులు గల జబ్బా 1-కి	15-8-9	
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు		
పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం	195-0-0	

చక్కెర

కాన్పూరు	43-15-3	46 5.9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 28:—		1-రి గం.
పసరము / 1-కి	(లోకుధర)	51-6-0
పసరము 1-కి	(చిల్లర ధర)	51-8.0
పెట్లా బంగారు	(నులం)	71-8-0
గోల్డు మూసా తులము 1-కి		70-12-0
వీసపెండి తులము 100-కి	(రెడి)	109-0-0
వెండి తులం 1-కి		1 2 0

ఇండియా టీ అభివృద్ధి



పదిలక్షల యకరాలలో పదిలక్షల కార్మికులు

చదునుచేసి తేయాకు రోజులు యిందుమించు పడినవిగ యుపరమాల యాదిని ఆరంభించాయి. దీనిలో పదిలక్షలమంది కూలీలు చాలా సులభంగా సంతోషంగా పనిచేస్తూవున్నారు. ఎక్కడెక్కడ తేయాకుతోటలు పెరుగుతూవున్నవో అక్కడ మీరు కూలిక్రొత్తనమూనం చూస్తారు. ఎందుచేతనంటే ఒకరకపాల పాలుగల పిల్లలకు చెందిన మనుష్యులు అన్నదమ్ములవలె ఒక్కచోట పనిచేస్తున్నారు. కలసి మెలసి పనిచేస్తూవున్నారు. ఇండియా టీని మీరు విడువకుండా సేవిస్తూవున్నప్పుడే దాని పరిణామగా—పక్షేమముచేస్తున్న లక్షలాది కార్మికులు సుఖదాయకముగా జీవించడానికి ఆధారాలు ఏర్పడుతుంది. టీని తాగడానికి అలవాటుపడి మీ కూడ సోదరులకు సహాయపడండి

"ఇండియా టీ వ్రతగత" అనే పేరుగల పుస్తకం మీరు దానికై పంపుడ్డవారికి తెల్పుకో. పాఠకులు యెక్కడ ప్రదర్శనవారైనా అందాదగా బోధపడుతుంది. సెలవిచ్చినదను క్షత్రియుడు. మీపేరు, చిరునామాలను అతిదూరంలో పూరించి, కమిషనర్ ఫారీ ఇండియా, ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డు పోస్టు బాక్సు నంబరు 2172, కలకత్తాకు పంపితే మీకిచ్చిన పుస్తకమును ఉచితముగా పొందగలరు.

ఇండియన్ టీ

ప్రపంచ ప్రముఖ పానీయము

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారి ప్రచురింపబడినది

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది



ఉత్తేజకరమైనది

నేదదీర్చును

జా కూజు, తెల్లని లేబిల్ అండ్ టీ గిరల్



నాణ్యదనమే యెప్పుడూ ప్రధానమైనది.

టోష్ టీ



మీ రేజర్లు బ్లేడుల ఖర్చు తగ్గించుటకు సలసిన సమయం యిదిగరకే వచ్చింది.

రీగల్ వండర్ స్టోన్

రోలది పెకండ్లలో రేజరుబ్లేడుకు పదును పెడుతుంది. నేలలోగల పాడుకత్తులకు లాభించింది. మీరుకూడా ఎందుకు లాభకరం పొందకూడదు?

రీగల్ వండర్‌స్టోను 3 సైజులలో దొరుకుతుంది.

చిన్నసైజు (3¼") 1-టి అణాలు 8/- పెద్దసైజు (4") 1-టి రూ. 1/-
(పోస్టులో 3 స్టోన్లవరకు పోస్టు పార్సిల్ చార్జి రు. 0-8-0 లు అధికం.)
మంగలికత్తులకు రీగల్ వండర్ స్టోనులు:- (4" × 1½") ... 1-టి రూ. 1/8/-
(పోస్టు పార్సిలుకు రూ 0-8-0 లు అధికం.)

రీగల్ యేజన్సీస్, అర్నిరోడ్డు, పెల్లూరు. (ఉత్తర ఆర్కాటు.)

మీకు జీర్ణశక్తి బాగుగా యుండినచో, మీరు హాయిగా భుజింపగలరు. మీకడుపు ఆరోగ్య స్థితిలోనుండి సరిగా పనిచేయునప్పుడే జీర్ణశక్తి బాగుండును.

కాని మీకడుపు సరిగా పనిచేయనప్పుడు, అజీర్ణము యేర్పడును. రకరకములబాధ ఉత్పత్తి యగును.

బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated Magnesia' అజీర్ణమును క్షణములలో పోగొట్టును. మామూలు జీర్ణశక్తి తేకార్సును.

బైసురేటెడ్ మెగ్నీషియా

S. I. 4

సుఖప్రసూతి

ఇది గర్భిణులకు పరమబంధు. ఆర్తవ దోషమును, గర్భస్రావము మున్నగు విపత్తులను పరిహరించి సుఖప్రసవమును కలిగించును. శిశువుల ఆరోగ్యమును సంరక్షించును. గర్భపరిక్షణ భేషజములలో అద్వితీయమైనది.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
101 బాడ్జ్, మదరాసు

Sunshine
సన్‌షైన్ గ్లాస్

మీ బిడ్డల రక్షణకు

బిడ్డల ఆహారమగు గ్లాక్సోలో రికెట్సు వ్యాధినుండి కాపాడు విటమిన్ 'డి' కలదు. పాలిపోకుండా కాపాడు లోహములుకూడ కలదు. యీ రెంటి గుణాలవల్లనే అదంత ప్రశస్తమైనదిగా పరిగణింపబడింది.

ఏ శీతోష్ణంలో నైనా యెప్పుడు క్రొత్తగాను భద్రంగాను ఉంటుంది

మామూలు పాలు త్రాగటం వల్ల వచ్చిన అజీర్తి విరేచనాలు, రక్తవిరేచనాలు, టైఫాయిడ్‌లనుండి తప్పించును. మంచి పాలు అన్నింటిలో దొరుకుతుంది.

దీని యజమానులు ధర హెచ్చించరేదు.

66

ఇండియాలో అంతటా సరకు ధారాళంగా దొరుకుతోంది

ఈస్ట్ అండ్ వెస్ట్ లో భీమా చెయ్యండి

అమలులోనున్న జీవితభీమా రు. 2 కోట్ల
ఎస్టేట్ల మొత్తం ,, 43 లక్షల
రాబడి ,, 10 లక్షల
జీవిత ఫండు ,, 35 లక్షల
వెల్లించిన క్లెయిములు ,, 20 లక్షల

దీర్ఘానుభవంగల గొప్ప భారతీయభీమాకంపెనీ

ఈస్ట్ అండ్ వెస్ట్ ఇన్‌సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
ఈస్ట్ అండ్ వెస్ట్ బిల్డింగ్ అపోలోస్ట్రీటు, బొంబాయి

త్వరలోనే అగ్ని, నీరు, నష్టకారి మొదలైన భీమా శాఖలలో పని ప్రారంభించనున్నది.

కాశ్మీర్
దగ్గులఅమోఘనివారిణి

CATARACT
కాటరాక్టు

Degon's EYE-CURE (Regd.) యంతశాలము నుండి యున్న కంటి పొరను యితర కంటికన్నులకు గ్యారంటీ అయిన ఔషధం. వేనకువేలు దీని గుణాన్ని పొందారు. అపాయకరమైన అపరేషను అక్కరలేదు.
బుడ్డి 1-కి రు. 2/- పోస్టేజి అణాలు 10/-
KAMALA WORKS,
Panchpota, Bengal.

ఇంటర్ నేషనల్ కెమికల్ ప్రాడక్ట్సు కంపెనీ,
24, సుసల్ మాన్ పారలేన్, కలకత్తా.
దినవారీకి మాన్యుఫాక్చరర్లు:—
వైటీస్ బ్లూ (సర్కస్ బ్రాండ్), వర్ మిలియన్ (కుంకం), రెడ్ లెడ్, ప్రమ్యన్ బ్లూ (ఆయిల్ సాల్యుబుల్), క్రోం కలర్లు, డ్రై పెయింటు కలర్లు.
ఖనిజములు, రసాయనముల డీలర్లు:
International Chemical Products Co.,
Telegrams: Sendurwala. Phone: B.B. 5285.

రు. 1500 లు బహుమతి
సిద్ధశక్తి కవచం

దీనిని ధరించినచో శత్రువులు సైతము మిత్రులై మిమ్ము ప్రేమింతురు. వ్యాపారంలో లాభం, వ్యాజ్యం, పరీక్షలలో జయం, ఆరోగ్యాభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం కలుగును. దుష్టగ్రహాల శక్తి నశిస్తుంది. శీఘ్రప్రతిష్టలు కలుగును. యిష్టం వచ్చిన పెళ్లి జరుగుతుంది. పిల్లలు లేకుండా వున్నవారు పిల్లలు కావాలను వంటే, స్త్రీ ఒకటి, పురుషుడొకటి కవచం ధరించాలి. వెల రాగికేసుది. రు. 1-15-0 (మామూలు రు. 5/-) వెండికేసు రు. 2-12-0. బంగారు కేసు. రు. 5-15-0. ప్రత్యేకం నెం.5 రు. 6-12-0. పోస్టేజి వేరు.
ఇది బూటకమని ఋజువుచేయువారికి రు. 1500/-లు బహుమతి. గుణం లేకపోతే బరీదు వాపసుచేయబడును. 2 (2-79)
RISHI JOTISH ASHRAM,
Halka No. 22, (A. P.) Amritsar.

బహిష్టు—కారణంవల్లనై వా, నెలలుతరబడి గడువబిపోయినకోకుమారి' (రిజిస్టర్డు) గ్యారంటీగా, కనిపెట్టుండా, యథాప్రకారంగా ఋతుస్రావమును చేయార్చును. సంతానవిరోధానికూడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొండి వ్యాధులకు-ప్రత్యేకమందు రు 5/-మ.పి.అ.12. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M.A.)
Tollygunge, Caicutta.
ఫ్యాక్టరీ:—హ్యారీ & సన్, 93 వైబాలజార్ రోడ్, మద్రాసు.

ఆతంకనిగ్రహ మాత్రలు

సేవించి మీ యౌవనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు.
అర్థశతాబ్దమునకు మించి ప్రఖ్యాతిబడసిన ప్రశస్తమైన బలవర్ధకౌషధము.
32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.
ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజెంట్లు:-శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు. ఆనంద ఫార్మసీ, మచిలీపట్టణము. ఆర్. వి. ఎస్. శర్మ, బుక్ సెల్లరు, రాజమండ్రి.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో, కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.
వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన, ఔషధం.
టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.
వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC, CHEMISTS, DRUGGISTS & PHYSICIANS.
18/1&19, Lower Chitpur Road, CALCUTTA.

పండిత మనోరికామశాస్త్రులవారి
క్షీరవర్ధని
బలిష్ఠపుష్టిని పుష్టిని యును అల్పపుష్టిదోషమును అమృతధన్వంతరి నిలయము, బెజవాడ.

మదరాసు రేషనింగు
(1-వ పేజి తరువాయి)

యిబ్బంది లేకుండా యుండుటకు యిది నిలపగా యుంచబడును. దుకాణదారులకు సప్లయి చేయుటకు ప్రభుత్వ గిడ్డంగులు ప్రస్తుతం సెంట్రలు చేయవలసినవి, నుంగంబాకంలో నొకటి యేర్పాటుచేసిరి. మైలాపూరు ట్రిప్లికేనుల మధ్య నొకటి, పరవువాక్కంలో నొకటి త్వరలో ఏర్పాటు చేయబడును. క్రమేణ ఏడు సర్కిల్సులలో ఏడు యేర్పాటుచేయబడును.

గృహస్థులు రేషనుకార్డులు తమ యిష్టం వచ్చిన దుకాణంలో రిజిస్టరుచేసుకొనుటకు అనుమతించబడెను. ఇదివరకు న్న సర్తకపు ఖాతాలు చెడకుండుటకు అట్లు చేయబడెను. బియ్యంరకంగూడ అట్లే మార్పులుండకుండ, ప్రజ లలవాటుపడినవే సప్లయి చేయుటకు యేర్పాటు చేయబడెను ఖాతాదారులు తమకేరకం కావాలో దుకాణదారునకు చెపితే అతను ఆరకం ప్రభుత్వ గిడ్డంగులలో తెచ్చుకొనవచ్చును. ప్రస్తుతానికి ప్రభుత్వంవారు రెండు రకాల ఉప్పుడు బియ్యం, ఒకేరకం (మొలకలొలుకుల) పచ్చి బియ్యం సప్లయి చేయుదురు. ఎగుమతి చేయబడు జిల్లాలలో సరకు సరిగా చుపుడు ఇన్‌స్పెక్టరులు అపుడే నియమింపబడిరి. ఇకముందు చెడ్డ సరకు మదరాసునకు రాకుండ తగు యేర్పాటులు జరిగినవి. రెండుసారులు మిల్లులో ఆడించేబియ్యము సప్లయిచేయుటగూర్చి ఆలోచనలో నుంది.

మృత విధులు

మృతవిధులకు, పెండ్లిండ్లకు, శ్రాద్ధాలకు ముఖ్యమైన కార్యాలకు గృహస్థులు బయటవారిని భోజనానికి పిలుస్తే కావలసిన అధిక బియ్యం రేషనింగు అధికారు నడిగి తెచ్చుకోవచ్చు. రేషనింగునిన్న వ్యవస్థ నుత విధులేవో యే కార్యానికి యెంతిమందిని ఆహ్వానించవచ్చునో నిబంధనలు సప్లయిసు కమిషనరు నిర్ణయించి జారీ తీయారు చేయును. అట్టి కార్యాలకు రేషను లివ్వవలెను, నిలవ సరకును బట్టియుండును. ప్రతినెల ఆరీతిగా యెంత యెక్కువ యివ్వబడుచున్నదో అధికారులు లెక్కలు తనిఖీ చేసి హెచ్చించుటగాని చేయుచుందురు.

నెల జీతాలవారు నెలకోసారే రేషనులు కొనుక్కొనుటట్లు నిబంధనలు మార్చుట గూర్చిగూడ ఆలోచింపబడు చున్నది.

1943 సం॥లో రిజిస్టరయిన సహకార సంఘములకు, బియ్యం సప్లయి చేయరాదని ప్రస్తుతం నిబంధనలలో గలదు.

1943 సం॥లో రిజిస్టరయిన సహకార సంస్థలకు అంతకుముందు రిజిస్టరయిన సంస్థతోపాటు సౌకర్యము లొసగబడును.

250 మందిగాని అంతకు మించి కాని ఉద్యోగులు గల సంస్థలు (ఎస్టాబ్లిషుమెంటు) చిల్లర దుకాణంగా నెంచబడి ప్రభుత్వ గిడ్డంగులనుండి సరాసరి సరకు తెచ్చుకొనుటకు అవకాశ మివ్వబడును.

1443 సం॥ న ఎసంషియలు సర్వీసులయినటువంటి సంస్థలు కార్యాలయములు 250 మందికి తక్కువ ఉద్యోగులున్నా కూడా చిల్లర దుకాణములుగ నెంచబడును.

స్వంతబియ్యం దిగుమతి

బియ్యంపంట అధికంగా నున్న జిల్లాల నుండి మదరాసు నివాసులు స్వంతపొలాల బియ్యం దిగుమతి చేసుకొనే పెర్మిటులపద్ధతి యికముందు కూడ అమలునందుండును. అట్టివారికి గూడ రేషనింగు ఆఫీసరు కార్డులిచ్చును. సెప్టెంబరు మాసానికి వారు 4 మణులకు మించకుండా తెప్పించుకొనవచ్చును. అక్టోబరునుండి వారి రేషను కార్డులలో ఎంత కొలత నూటింపబడినదో అంతవరకే తమ జిల్లానుండి తెప్పించుకోవలసియుండును.

ఇపుడు 3 నెలలకోసారి పెర్మిటు యిచ్చును, మూడునెలల సరకు మొత్తంగా ఒకసారి (12 మణులు) తెప్పించుకొనుటకు వీలుండదు. రేషనింగు ఆఫీసరు జిల్లాకలక్టరుకు పెర్మిటులు గలవారికెంత రేషను పరిమితిగలదో తెలియజేయును. కలక్టరు పెర్మిటులను అక్టోబరునుండి సవరించును. అధికంగా దిగుమతి చేసుకోదలచినవారు రేషనింగు ఆఫీసరుకి కారణాలు తెల్పుచు దరఖాస్తు, పెట్టుకోవలెను. స్వంత బియ్యం రావడం ఆలస్యమయినచో, రేషనింగు ఆఫీసరువద్ద తాత్కాలికంగా రేషనింగు కార్డు పొందవచ్చును. కాని దిగుమతైన సరకు చేరినపిదప, రేషను కొలత గనించి, అది ఖర్చయిన తరువాతకాని రెండోసారి రేషను కార్డు యివ్వరు.

జిల్లాకలక్టరులు ప్రొ॥ తా॥ కి దరఖాస్తు పెట్టిన మూడు రోజులలోను, క్రొత్తవారికి 10 రోజులలోను పెర్మిటులు యివ్వకలెనని ఉత్తరువు నేయబడిరి.

మదరాసు-ఒరిస్సాల హైడ్రో ఎలక్ట్రికు స్కీము

యుద్ధానంతరం పని జరుపుటకు ప్లానులు

ఢిల్లీ, ఆగస్టు 28:—

మదరాసు-ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దునందు 2 రాష్ట్రాలకు ఉపయోగపడేటటువంటి హైడ్రో ఎలక్ట్రికు స్కీము యుద్ధానంతరం ప్రభుత్వంవారు ప్రారంభింపతలపెట్టిరి. దీనివివరములను కేంద్ర ఇరిగేషను బోర్డువారు ప్రకటించిరి. ప్రారంభపుసర్వే జరుగుచున్నది. దీనిఖర్చు మొత్తం రూ. 2,25,00,000.

పైకారా హైడ్రో ఎలక్ట్రికు సిస్టము నందు ముకుర్తి రిజర్వాయరులో ఎక్కువ నీరు నిలువచేయుటకు వేరొక స్కీము, గలదు. ఇది రూ 1,00,000 ఖర్చగును. ఇది 1944 జనవరి జూనులమధ్య ప్రారంభించబడును. యుద్ధ సుగియువరకు నిలిపియుంచరు. దీని వలన ఎక్కువ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదు.

శ్రీ॥ శ్రీ॥ ఎం. సి. రాజాగారు

మద్రాసు, ఆగస్టు 27:—

మదరాసు గవర్నరుగారు దివానుబహదూరు ఎం. సి. రాజాగారి మరణమునకై ఎంతయు విచారించుచు ఒక ప్రకటన గావించిరి. వీరు 1883 లో జన్మించి, క్రిస్టియను కాలేజీలో చదువుకొని, నిమ్నజాతుల ఉద్ధరణకు పాటుబడిరి. ఇండియా మంత్రి వద్దకుకూడ నిమ్నజాతుల రాయబారమునకు నాయకత్వం వహించిరి. 1919లో మదరాసులాసన సభ్యులుగ నియమింపబడిరి. అప్పటినుండి వివిధప్రజా సంస్థలలో పనిచేసిరి. 1927 లో కేంద్రశాసనసభ్యులుగ నియమింపబడిరి. సైమను కమిషను సభ్యులుగనుండిరి. 1937 లో మదరాసు అసెంబ్లీకి ఎన్నుకొనబడి, సర్ కే. వి. రెడ్డినాయుడుగారి ప్రభుత్వంలో మంత్రిగనుండిరి. యుద్ధం ప్రారంభం కాగానే వీరు యుద్ధకృషికి తోడ్పడిరి. సేవలకు డిఫెన్సు కౌన్సిలు సభ్యులుగను, జాతీయ పునర్నిర్మాణం రీజియనులు లీడరుగనుండిరి. వారి బహువిధ సేవను గవర్నరుగారు కొనియాడిరి.

నూతన పట్టభద్రులు

మదరాసు విశ్వవిద్యాలయం ఫస్టిమెంటరీ పట్టప్రదానోత్సవం డా॥ ఎ. లక్ష్మణస్వామి మదలియారు, అధ్యక్షతను 27 తేదీ ఉదయం జరిగెను. 244 మంది స్వయంగా డిగ్రీలు పుచ్చుకొనిరి. అందు 50 మంది స్త్రీలు డిగ్రీలు పుచ్చుకున్నవారి సంఖ్యలు ((స్త్రీలు బ్రాకెటులో) బి. ఎల్. 67 (1) ఎల్. టి. 51 (36) ఎం. ఎ. 55 (13).

స్వయంగా లాకుండా పోస్టుద్వారా పుచ్చుకొన్నవారు, మొత్తం 253. అందు బి. ఎల్. 61 ఎల్. టి. 112, ఎం. ఎ. 81 అందరు మొత్తం 476.

శ్రీ కళ్యాణసుందరంగారికి సన్మానం

మద్రాసు కార్పొరేషనువారు పోమవారం 30 తే సాయంత్రం 5-15 గం 8వ నంబరు బాల్లో శ్రీ టి. వి. కల్యాణసుందరం మొదలియారుకు సన్మానపత్రం సమర్పిస్తారు.

కుటుంబానికి చాలినన్ని స్వంత బియ్యం దిగుమతి చేసుకోలేనివారు, కావలసిన అదనపు సరకునకు, రేషను కార్డులు పొందవచ్చును.

ఇండ్లలో 10 మణుగులకు లోబడి నిలవయున్న సరకు రేషనింగు నిబంధనలలో గుర్తింపబడదు అంతకు మించియున్నవారికి ఆ సరకు అయిపోయిన పిదప రేషను గాని, పెర్మిటు గాని యివ్వబడును.

చంగల్పటు, ఉత్తరఆర్కాటు జిల్లాలు పంట తక్కువ జిల్లాలయినప్పటికిగూడ, ఆర్కాడునుండి మదరాసు నివాసులు, పైమరకులకు లోబడి స్వంతబియ్యం దిగుమతి చేసుకొనుటకు అనుమతించబడెను.

మదరాసులో పనిచేయుచు వెలుపల నివాసమున్నవారికి రేషనింగు విధానం అమలు జరుపుటగూర్చి యింకను ఆలోచనయందున్నది. బహుశః అక్టోబరునుండి అమలు జరుగవచ్చును. ఈలోగా ఆ జిల్లాకలక్టరులే సప్లయి యేర్పాటులు చేయుదురు.

ధరలు — ఉప్పుడు బియ్యం తంజావూరు రకము 1 రూపాయికి 2½ సేరు॥ ఆర్కాటురకం 2 3/8 ప. పచ్చిబియ్యం మొలకలొలుకులు 1 రూ 2 3/8 పళ్లు చొప్పున విక్రయించబడును. ఇంకను మంచిరకాలు కావలసిన వారికొరకు అధికధరయిచ్చి తెప్పించుటకు ప్రయత్నాలు జరుగును.

రాష్ట్రీయ సలహాసంఘం

ప్రభుత్వంవారికి ఆహారసమస్య విషయమై సలహా చేయుటకు గాను క్షీరయ్యపుడు కాన్సిలు అనే ఒక సంఘం నియమింపబడునని యును, అందు అధికారేతరులు యొక్కవ మంది సభ్యులుగ చేర్చబడుదురనియు అడ్వైజరు రామమూర్తిగారు తెలిపిరి.

ఖద్దరుసంఘ ప్రతినిధుల సభ

గాంధివర్ధంతికి ఖద్దరు ప్రచారం

బొంబాయి, ఆగస్టు 27:—

ఇండియాలో అన్ని రాష్ట్రాలలోని ఖద్దరు సంఘాల ప్రతినిధులతో నడిచిన సభ యీ వారంలో బొంబాయిలో, జరిగింది. భారతఖద్దరు సంఘంయొక్క అన్ని రాష్ట్రీయ శాఖల కార్యదర్శులున్న అన్ని నిర్మాణ సంఘాల వర్కరులలో ప్రముఖులున్న యీసభకు వచ్చారు. ప్రభుత్వంవారుచేసిన పత్తి-బట్టల కంట్రోలు ఉత్తరువు భారత ఖద్దరు సంఘంయొక్క పని మొదలైన విషయాలను గురించి వీరు చర్చించారు. భా. ఖ. సంఘానికి యిప్పుడు అధ్యక్షుడు గావున్న జెరాజనీగారు గత వత్సరంలో జరిగిన ఖద్దరు నిర్మాణ విక్రయాదుల వివరాలను సభ్యులకు తెలియజేశారు. 1942 ఆగష్టు నెలనుంచి ప్రభుత్వంవారు జరుపుతున్న చర్యలవల్ల భా. ఖ. సంఘానికి ఎనిమిది లక్షల రూపాయలు నష్టంవచ్చింది అని వీరు చెప్పారు.

1943 అక్టోబరునెల 10 వ తేదీ గాంధి మహాత్ముని వర్ధంతిదినము గనుక యీ సంవత్సరం సెప్టెంబరు నెల 25 వ తేదీ మొదలు అక్టోబరు నెల 10 వ తేదీవరకున్న దేశమంతం దంకటను నొప్పయెత్తున ఖద్దరు ప్రచారమును జరుపవలెను. ఖద్దరును విస్తారంగా విక్రయించవలెను. ప్రజలలో మిక్కిలి హెచ్చుమంది ఖద్దరును కొని వుపయోగించేలాగు ప్రోత్సాహపరచవలెను. ఖద్దరుప్రదర్శనములను జరుపవలెను అని సభవారు నిశ్చయించారు. 1943 సెప్టెంబరు నెల మొదలు అరునెలల వరకున్న ఖద్దరునిర్మాణము అధికంగా జరగడంకోసం సభవారు కార్యక్రమమును కూడా సిద్ధపరిచారు.

గుంటూరు కాంగ్రెసువాదులకు శిక్షలు

గుంటూరు, ఆగస్టు 27:—

గుంటూరు సబు డివిజనులో మేజస్ట్రేటుగారు నిన్నటి రోజున గుంటూరు పట్టణ కాంగ్రెసు మాజీ కార్యదర్శి శ్రీయుత పాత్తూరి రామచంద్రరావు, పి. వెంకటేశ్వరరావు (విద్యార్థి) గార్లను వరసగా ఒక సంవత్సరము, ఆరు నెలలు, కఠిన శిక్ష విధించిరి. వీరి మీద ఆరోపణ యేమనగా నిషేధకరమైన పత్రములు వీరి స్వాధీనములో నున్నవని పోలీసువారి చార్జీ.

శ్రీ రామచంద్రరావుగారికి ఒక సంవత్సరము, వెంకటేశ్వరరావుగారికి 6 నెలల కఠిన శిక్ష విధించిరి. ఇద్దరు ప్రస్తుతము గుంటూరు సబు జెయిలులో నున్నారు.

అహమ్మదాబాదు కాంగ్రెసువాదుల విడుదల

అహమ్మదాబాదు, ఆగస్టు 27:—

1942 ఆగష్టునెలలో అరెస్టుచేయబడిన కాంగ్రెసువారిలో 32 మందిని అప్పటినుంచిన్నీ చెరసాలలలో వుంచారు. వీరి 6 లో కొందరు సబర్మతీ సెంట్రలు జయిలులోను, మరికొందరు నాసిక్ సెంట్రలు జయిలులోను వున్నారు. వీరినందరిని వదలివేయవలెనని అహమదాబాదు జిల్లామేజస్ట్రేటు వుత్తరువు చేశాడు. అహమదాబాదు మునిసిపలు సంఘం అధ్యక్షుడు మణిలాలు చతుర్భాయిషా, చెక్‌స్టయిలు కార్మిక సంఘం కార్యదర్శి ఖందు భాయి దేశాయి (బొంబాయి ఎం. ఎల్. ఏ.) గార్లు కూడా యీ 32 మంది లోను చేరివున్నారు. గనక వీరిని కూడా వదలేస్తారు.

సరిహద్దుగాంధి

పెషావరు, ఆగస్టు 27:—

సరిహద్దుగాంధి అసెంబ్లీ సెషను యీవారాళ్తో ముగిసింది.

ఖాను అబ్దుల్‌గఫూరుఖానుగారి అరెస్టును వారి ఆరోగ్యమునుగురించి ఖాను అబ్దుల్ రషీదుగారు ప్రశ్న అడిగారు. అన్ని విషయాలను తెలుసుకుంటున్నాము. అవి తెలిసిన తరువాత తెలుపుతాము. అని ప్రధానమంత్రి సర్దారు అవురంగజేబుఖానుగారు జవాబు చెప్పారు.

బెంగాలు ఆహారసమస్య

(1 వ పేజి తరువాయి)

పంపవలెను (2) తలిదండ్రులు లేనట్టిన్నీ వారిచే వదలివేయబడినట్టిన్నీ బిడ్డలకు ప్రత్యేకము సెంటరులకు పంపవలెను. వెలస్లీ స్ట్రీటులో ఏ. ఆర్. పి. సెంటరులో 150 మంది బిడ్డలకు స్థలమున్నది (3) ఆసుపత్రులలోనుంచి పనిచబడినవారిని యితరులను వేటలలోని సెంటరులకు వుంచవలెను. వీరిని వారివారి స్వస్థలాలకు క్రమక్రమంగా తెగలు తెగలుగా పంపించవలెను. అంతవరకున్న ప్రభుత్వంవారే వీరికి తిండి పెడుతూ వుండవలెను (4) తమతమ స్వస్థలాలకు పంపివేయబడినవారికి ఆయాస్థలాలలో తిండి పెట్టడానికికూడా యేర్పాటులను చేయవలెను.

ఇదినిజంగా దేవతల వరప్రసాదమే.

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి
కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాను."
—కాంగ్రెస్, ఢిల్లీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్నివిషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రిందట పండిట్ శాహూర్‌దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారను ఖలీఫాహాయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిక్," యిటీవల ప్రకటించిది. ఒక మహాపలితోల్లవాడు క్వట్లాతిలోండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పొరబాటున ఒకేసారి పుచ్చుకొనెననియు, కానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మాజీతో చెప్పెనట. కర్మాజీ ఆ మహాత్ముని దర్శించినదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్సుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశజెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే పస్తుర, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట, అకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపార, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము, గైరాలున్నూ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. ఐ. యస్. యి., సూపరింటెండెంటు, పెరియార్ డాం జాన్‌విల్లా (మద్రాసు) మహాశక్తిజాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల ఆపనమ్మకము పోయినదని తూకము 12 పౌ॥లు హెచ్చెననియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధిపోయెను. భోపాల్, రాజమండ్రి, బాల్మాకండ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలీ యందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్ గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదని వ్రాసియున్నారు. దాని ప్రక్రియమాపేరుతో ఇండియాగవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము:— 20 తులా స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన నెల్లనాళి, 1½ మాష భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పినూరి 5 శేర్ల పిడకలతో పుటము వెయ్యవలెను. దానిని ఒక తులం హరతాళవర్కి, 1½ మాష భీమసేని కర్పూరముతోకల్పి నూరి మరల పైవలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒకతులని శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము మామచేర్చి నూరి నాల్గవసారి ఒక తులా స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కపూర్ భీమసేని మామచేర్చి పుటము వేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, సరికిసరి "ఇంద్రబాధుం" చేర్చి, ఒక ఇనుప పెనుమువాద కాల్చి, "ఇంద్రబాధుం" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తర్వాత ఒకకుండలోపెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసము లుంచిన పెనుక తీసి ఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-3 పోస్టుబిళ్లలు పంపుడు. 80 మోతాదులు (40 రోజులకు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజిచేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరు ద్వారాగాని, లేక పోస్టలు ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P.)

Our Agents:—
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Koryalaya, Khari Booli, Delhi.

మా ఔషధము పోలిన యితర నకలు మందులకు మోసపోకుడు.
జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ఖటావ్ సన్నని నూలు, అల్లికదారము

విలువగలవిగానూ, నమ్మకమైనవిగానూ దేశమంతటా పేరుగన్నవి.
విచక్షణగలవారందరూ 65 సంవత్సరములు కాలంలో సాటిలేని ఖ్యాతి చెందిన ఖటావ్ మిల్లులో తయారగునూలు మాత్రమే కొంటారు.

నూలు: సింగిల్ కాంట్లు 60 నుంచి 150 వరకు. బూడిదరంగుది, తెలుపు చేసినది. డబుల్ కాంట్లు 2/140 వరకు. బూడిదరంగుది, తెలుపు చేసినది, మెర్సిరైజు చేసినది.
అల్లికదారము: 4 లగాయతు 6 పేటలవరకు తెలుపుచేసినది, రంగుచేసినది, మెర్సిరైజు చేసినది.

ఖటావ్ మెకన్జి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ, లిమిటెడ్.,
K. M. 13 బొంబాయి 8.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.